



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY







SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 7 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## టీటీడీ బోర్డు లేకుండానే బ్రహ్మోత్సవాలు ?



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** టీటీడీ బోర్డు లేదు, గత ప్రభుత్వం నియమించిన బోర్డు రాజీనామా చేసింది. టీటీడీ బోర్డు లేదు, గత ప్రభుత్వం నియమించిన బోర్డు రాజీనామా చేసింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయింది. దాంతో బోర్డు వేయాల్సి ఉంది. కానీ అది జాప్యం అవుతోంది. ఇంతలో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధం అవుతోంది. అక్టోబర్ 3 **మిగతా 2లో..**

## కెన్యాలో ఆదానీ గో బ్యాక్ !




**కెన్యా :** 'ఆదానీ గో బ్యాక్ .. వుయ్ రిజెక్ట్ ఆదానీ' అంటూ కెన్యా ఏవిఏషన్ అధారిటీ (కెఎఎ) కార్మికులు కెన్యా రాజధాని నైరోబీలోని జోమో కెన్యట్ట అంతర్జాతీయ విమానాశ్రయంలో సమ్మెకు దిగడంతో అక్కడ విమానాశ్రయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. భారతదేశంలో పోర్టులు, విమానాశ్రయాలు చేజిక్కించుకున్న ఆదానీ **మిగతా 2లో..**

## రింగ్ నుంచి ఎన్నికల రణంలోకి వినేశ్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

ఏడాదిన్నర కిందటే ఆమె ఉద్యమించిన సమయంలో సంచలనం.. సరిగ్గా నెల కిందట పారిస్ ఒలింపిక్స్ లో ఆమె పతకాన్ని అనూహ్యంగా కోల్పోయిన వేళ పెద్ద వివాదం.. రెండు వారాల కిందట రైతులకు మద్దతుగా వీధుల్లోకి వచ్చిన సందర్భంలో ఆసక్తికరం.. ఇప్పుడు ఆమె రాజకీయాల్లోకి వచ్చి మరింత చర్చ లేపారు. ఆమె హరియాణాకు చెందిన ఒలింపియన్ **మిగతా 2లో..**

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి
## అరుదైన గౌరవం!



**శ్రీకాకుళం, విశ్వంవాయిస్ న్యూస్ :** శ్రీకాకుళం టీడీపీ ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గౌరవం లభించింది. ఆసియా పసిఫిక్ సభ్య దేశాల చైర్మన్‌గా ఆయన ఎన్నికయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో జరుగుతున్న రెండో ఆసియా పసిఫిక్ దేశాల మంత్రుల సదస్సులో రామ్మోహన్ నాయుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన పేరును సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ సమర్థించింది. ఈ రెండు దేశాలతోపాటు మిగతా దేశాలు ఆమోదం తెలపడంతో రామ్మోహన్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పౌర విమానయాన రంగాన్ని సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆసియా పసిఫిక్ సభ్యదేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసేందుకు కృషి చేస్తానని వివరించారు. దేశం తరపున దక్కిన ఈ గౌరవాన్ని తాను **మిగతా 2లో..**



## మొదలైన బాబు యుద్ధం

**సీఎం చంద్రబాబు కు అసలు సమస్య ఇప్పుడే ప్రారంభమైంది. నిజానికి ఆయన చెబుతున్నట్టుగా యుద్ధం గెలిచామని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను గట్టెక్కించామని అంటున్నారు. ఇది వాస్తవమే కావచ్చు. వారం రోజులు పాటు వరద నీటిలో మునిగిన ప్రజలను ఆహారం నీరు ఇతర నిత్యవసర సరుకులు ఇవ్వడం ద్వారా కొంతమేరకు ఉపశమనం అయితే కలిగించారు.**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వరదల కారణంగా జరిగిన నష్టం మాత్రం అపారంగా ఉంది. ఒక్కొక్క ఇంట్లో కూడా హీనపక్షం ఒక టీవీ ఒక రిఫ్రిజిరేటర్ వంటివి పూర్తిగా పాడైపోయాయి. ఇక కట్టుకునే బట్టలు లేకుండా కూడా పోయాయి. మరికొందరికి గుడిసెలు పూర్తిగా నిలమట్టమయ్యాయి. పక్కా భవనాలు కూడా కొన్నిచోట్ల బీటలు ఇచ్చాయి. ఇది ఒక రకంగా భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వం పైకి చెప్తున్నట్టుగా వరద బాధితులు అయితే హ్యాపీగా ఏమీ లేరు. ఇది క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవం. ఈ విషయం చంద్రబాబు కూడా తెలుసు. కానీ ప్రభుత్వం పరంగా తాము విజయం సాధించామని ఆయన చెబుతున్నారు. సరే ఐదు రోజులు పాటు చంద్రబాబు నిరంతరం వరద నీటిలో ప్రయాణం చేయటం, బాధితులకు ఓదార్పు **మిగతా 2లో..**



## జగన్ మైండ్ సెట్ మారాలి !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

జగన్ మైండ్ సెట్ మారాలనేది ఎక్కువ మంది నాయకులు చెబుతున్నా మాట. ఇది సొంత పార్టీలోనే వినిపిస్తుండడం పైగా సీనియర్ల నుంచి ఎక్కువగా వినిపిస్తుండటం పార్టీలో చర్చగా మారింది. నిజానికి ప్రతిపక్షాల నుంచి కూడా జగన్ మైండ్ సెట్ పై అనేక సందర్భాల్లో విమర్శలు వచ్చాయి. సరే, ప్రతిపక్షాల సంగతి ఎలా ఉన్నా సొంత పార్టీలో నేతలు మాత్రం ఇప్పుడు కస్సుబుస్సుమనే పరిస్థితి ఉంది. దీనికి కారణం పార్టీ ఓడిపోయి మూడు నెలలు అయిపోయినా కూడా ఇంకా పుంజుకునే పరిస్థితిలో లేకపోవడమే అన్నది జరుగుతున్న చర్చ. అయితే ఏంటి జగన్ మైండ్ సెట్ అంటే **మిగతా 2లో..**

## బీజేపీలోకి ఆదిమూలం జంప్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

టీడీపీ మహిళానాయకురాలిని లైంగికంగా వేధించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాజకీయంగా రూటు మారుస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఆయన వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకుని విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఎన్నికలు పూర్తయి మూడు మాసాలు కూడా కాకముందే.. సొంత పార్టీ నాయకురాలి నుంచే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్నారు. దీంతో ఆయనపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. తనను పదే పదే **మిగతా 2లో..**

### సీతారాం ఏచూరి
## ఇక లేరు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి అనారోగ్యంతో కన్నుమూశారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన సీతారం ఏచరి శ్వాసకోశ సంబంధిత, ఇతర అనారోగ్య సమస్యలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఈ రోజు చనిపోయారు. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న సీతారాం ఏచూరిని ఆగస్టు 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటి నుంచి వెంటిలెటర్‌పైనే ఆయన చికిత్స పొందుతున్నారు. 25 రోజులుగా ట్రీట్‌మెంట్లో ఉన్న ఆయన.. ఈరోజు కన్నుమూశారు. 72 ఏళ్ల **మిగతా 2లో..**

## హిందీకి ప్రాధాన్యత ఎందుకు..?

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. సమయం చిక్కినప్పుడల్లా కేంద్ర, రాష్ట్ర రాజకీయాలపై ఆయన ట్వీట్లు చేస్తూనే ఉన్నారు. సమస్యలపై నిలదీస్తూనే ఉన్నారు. ఏదో ఒక ట్వీట్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. ఇంగ్లిషుకు ప్రత్యామ్నాయంగా హిందీని విధించేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. ప్రజలు ఏం తినాలో, ఏ భాష మాట్లాడాలో **మిగతా 2లో..**



### జిల్లా అధికారులను కలిసిన
## విశ్వం వాయిస్ ప్రతినిధులు

**జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో విశ్వంవాయిస్ చైర్మన్ సునీల్**



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎంపి,కలెక్టర్, ఎస్పీ, డిఎస్పి లను విశ్వం వాయిస్ మీడియా నెట్ వర్క్ చైర్మన్ ఖండవల్లి సునీల్ జాన్ కుమార్ ల బృందంతో కలిశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గురువారం అమలాపురం ఎంపి గంటి హరీష్ మాదూర్ మర్యాదపూర్వకంగా కలిసి న సునీల్ జాన్ కుమార్. ఈసందర్భంగా మాట్లాడుతూ విశ్వం వాయిస్ సంస్థ స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ చైర్మన్ సునీల్ కష్టాన్ని అభినందిస్తూ ఒక పత్రికను నడపటం ఇప్పుడున్న కాలంలో సామాన్య విషయం కాదని అలాంటిది టెక్నాలజీని ఉపయోగించి ప్రజా సమస్యలుపై పోరాటానికి ప్రసించే విధంగా విశ్వం వాయిస్ పనిచేయడం గర్వకారణం అని తెలియజేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ ని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ముందుగా ఘనంగా 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంస్థ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా చైర్మన్ సునీల్ జిల్లాలో వున్న పలు విష్యాలు పై చర్చించి పలు ప్రజా సమస్యలు పై దృష్టి సారించాలని కలెక్టర్ ని కోరారు. కోనసీమ ఎస్పి బి కృష్ణరావు ని ఎస్పీ కార్యాలయంలో కలిసిన ఎస్పి కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 8 వసంతాలు పూర్తి చేసుకున్న వేల శుభాకాంక్షలు తెలియజేస్తూ చైర్మన్ సునీల్ కి బెస్ట్ అఫ్ లక్ తెలియజేసారు.అలానే అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ ని కలిసిన సందర్భంగా విశ్వం వాయిస్ సంస్థ 8వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సిటీ రిపోర్టర్ కుప్పల వెంకటేశ్వరరావు, రామచంద్రపురం పెయ్యల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాపిడో రైడర్స్ సమస్యలు యాజమాన్యం పరిష్కరించాలి




- 500 మంది ర్యాపిడో రైడర్స్ చాలీచాలని ఆదాయంతో జీవిస్తున్నాం
- ర్యాపిడో కమిషన్ తగ్గించాలి,రేటు కార్డ్ పెంచాలి
- పిఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలి
- ర్యాపిడో రైడర్స్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ర్యాపిడో రైడర్స్ సమస్యలు పరిష్కరించాలని ర్యాపిడో ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం వివేల్ పురంలోని ర్యాపిడో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాపిడో ఉద్యోగుల సంఘం నాయకులు పైడిరాజు, వెంకటేష్ మాట్లాడుతూ మెట్రో నగరాల్లో అమలు చేస్తున్నట్లుగా రాజమండ్రిలో కూడా ర్యాపిడో కమిషన్ 10% తగ్గించాలి అన్నారు. ర్యాపిడో కార్డు రేటు **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## టీటీడీ బోర్డు లేకుండానే బ్రహ్మోత్సవాలు ?

నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగబోతున్నాయి. దానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. సమయం చూస్తే గట్టిగా ఇరవై రోజులు కూడా లేదు. ఇంతలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుని నియమించి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం సాధ్యమేనా అంటే పాలకులు అనుకుంటే సాధ్యమే. కానీ ఈ మధ్యనే బెజవాడ వరదలతో సర్కార్ పుణ్యకాలం అంతా గడచిపోయింది. దాంతో పాటు నామినేటెడ్ పదవుల విషయం కూడా కొంత కాలం పక్కన పెట్టారు అని వార్తలు వస్తున్నాయి. ఇపుడు టీటీడీ బోర్డు ని ముందుకు తెస్తే మిగిలిన పోస్టులకు ఒత్తిడి పెరుగుతుంది. తేనె తుట్టెని కోరి కదిల్చినట్లు అవుతుంది. దాంతో ఈ అతి తక్కువ సమయంలో బోర్డు నియామకం ఉండకపోవచ్చు అని అంటున్నారు. నిజానికి టీటీడీ చైర్మన్ పోస్ట్ అంటే అత్యంత కీలకమైన పదవి అది. అందరికీ దాని మీద కన్ను ఉంది. టీడీపీ నుంచి చాలా పేర్లు వినిపించాయి. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు, అలాగే ఒక ప్రభుత్వం తెలుగు టీవీ చానల్ అధిపతి అని అన్నారు. ఇంతలో నెల్లూరు లోక్ సభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సతీమణి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అని కూడా అన్నారు. అదే విధంగా జనసేన నుంచి పవన్ కళ్యాణ్ సోదరుడు మెగా బ్రదర్ నాగబాబు పేరు కూడా ఆ మధ్యన చర్చకు వచ్చింది. కానీ నాగబాబు ఆ పదవి విషయంలో తాను రేసులో లేనని తేల్చేశారు. ఇంకోవైపు చూస్తే బీజేపీ నుంచి కూడా టీటీడీ చైర్మన్ పదవి విషయంలో పోటీ ఉంది అని అంటున్నారు ఇలా మూడు పార్టీలలో ఈ పదవి మీద కన్ను ఉంది. దాంతో పాటు కార్యవర్గాన్ని నియమించడం కూడా కత్తి మీద సాముగా ఉంది అందరూ కూర్చోవాలి. ఉమ్మడిగా ఒక డెసిషన్ కి రావాలి.అది ఇప్పట్లో అవుతుందా అన్నదే చర్చగా ఉంది. అందుకే ఈసారి బ్రహ్మోత్సవాలు పాలక మండలి లేకుండానే జరుగుతాయని అంటున్నారు. ఇప్పటికే టీటీడీకి ఈవోగా జే శ్యామలరావు ఉన్నారు. అలాగే అదనపు ఈవోగా వెంకన్న చౌదరి ఉన్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరే బోర్డు లేకపోయినా టీటీడీ పాలన అంతా చూసుకుంటున్నారు. అదే సమయంలో బ్రహ్మోత్సవాలు ఎలా నిర్వహించాలన్న దాని మీద వారే కసరత్తు చేస్తున్నారు.

## కెన్యాలో ఆదానీ గో బ్యాక్ !

సంస్థ విదేశాలలోనూ విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. ఈ నేపథ్యంలోనే కెన్యాలోని జోమో కెన్యట్ట అంతర్జాతీయ విమానాశ్రయం దాదాపు 185 కోట్ల డాలర్లకు ఈ ఎయిర్‌పోర్టును 30 ఏండ్ల పాటు అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ లిమిటెడ్ సంస్థకు లీజుకు ఇచ్చేందుకు కెన్యా ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఒప్పందంలో భాగంగా అదానీ సంస్థ రెండో రన్‌వేను నిర్మించడంతో పాటు ప్రయాణికుల టెర్మినల్‌ను ఆధునీకరించాలి. అయితే, పబ్లిక్ టెండర్‌ను ఆహ్వానించకుండా అదానీ సంస్థ చేసిన ప్రతిపాదన ఆధారంగా ఈ ఒప్పందం ఖరారు కావడం గమనార్హం. దీంతో ఎట్టి పరిస్థితులలో ఆదానీకి ఈ విమానాశ్రయం ఇవ్వడానికి అంగీకరించమని, ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఒప్పందాన్ని రహస్యంగా ఉంచుతున్నారని, అన్ని వివరాలు బయటకు ప్రభుత్వం ఇవ్వడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. విమానాశ్రయం ప్రభుత్వ ఆస్తి అని, ఆదానికి అప్పగిస్తే లాభాల కోసం ప్రయాణికులపై భారం మోపుతారని, స్థానికులు ఉద్యోగాలు కోల్పోతారన్నది వారి వాదన. ఈ మేరకు అక్కడి సోషల్ మీడియాలో దీని మీద పెద్ద ఎత్తున చర్చ, ప్రచారం జరుగుతున్నది. ఈ ఒప్పందంపై అభ్యంతరాల నేపథ్యంలో కెన్యా హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఇంతకుముందు ఆస్ట్రేలియాలో ఆదాని మైనింగ్ కార్యకలాపాల మీద ఆందోళనలు జరగగా, శ్రీలంకలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఏకంగా అల్లర్లు చెలరేగాయి. ఇక బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదాని నుండి విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకోగా దీని మీదా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. తాజాగా కెన్యాలోనూ ఆందోళనలు జరుగుతుండడం గమనార్హం.

## రింగ్ నుంచి ఎన్నికల రణంలోకి వినేశ్

వినేశ్ ఫోగాట్. ఇటీవల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సమక్షంలో ఆ పార్టీలో చేరిన వినేశ్ నేరుగా ఎన్నికల రణక్షేత్రంలోకి దూకారు.

రింగ్ నుంచి ఎన్నికల రణంలోకి : రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల రణంలోకి దూకిన వినేశ్ ఫోగాట్ కు జులానా టికెట్ ను కేటాయిచింది కాంగ్రెస్. ఇక్కడ ఆమె బీజేపీ అభ్యర్థితో, జన నాయక్ జనతా పార్టీ అభ్యర్థితో తలపడాల్సి ఉంటుంది. కాగా, జులానాలో వినేశ్ గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్ లో ఆస్తుల వివరాలను వెల్లడించారు.

ఆస్తులు 4 కోట్లు.. కార్లు అరకోటిపైనే : జులానా వినేశ్ సొంత నియోజకవర్గం. దీంతోపాటు జాట్లు అధికంగా ఉండే నియోజకవర్గం. ఇక్కడ బీజేపీ తరఫున యోగేశ్ బైరాగి పోటీ చేస్తున్నారు. అయితే, హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు కుదరని ఆమ్ ఆద్మీ పార్టీ కూడా డబ్ల్యూడబ్ల్యూఈ మహిళా రెజ్లర్ కవితా దలాల్ ను నిలబెట్టింది. నామినేషన్ సందర్భంగా రూ.4 కోట్లకు పైగా విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు వినేశ్ అఫిడవిట్ లో చూపారు. ఇందులో సోనిపత్ లో రూ.2 కోట్లు విలువ చేసే స్థిరాస్తి ఉన్నట్లు తెలిపారు. రూ.35 లక్షల వోల్వో ఎక్స్ సీ 60, రూ.12 లక్షల హ్యుందాయ్ క్రెటా, రూ.17 లక్షల విలువైన టొయోటా ఇన్నోవా కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇన్నోవాపై రూ.13 లక్షలు రుణం ఉందని చూపారు. వినేశ్ భర్త సోమ్ వీర్ రాఠీ పేరిట రూ.19 లక్షల మహీంద్రా స్కార్పియో కారు ఉన్నట్లు అఫిడవిట్ లో పేర్కొన్నారు. వినేశ్ వద్ద రూ.1.95 లక్షల నగదు ఉంది. 3 బ్యాంకుల్లో రూ.39 లక్షల డిపాజిట్లు, సోమ్ వీర్ కు రూ.30 లక్షల వరకు బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయి. వినేశ్ కు ఉన్న 35 గ్రాముల బంగారం, 50 గ్రాముల వెండి ఆభరణాల విలువ రూ.2.74 లక్షలు. సోమ్ వీర్ వద్ద 28 గ్రాముల బంగారం.. 100 గ్రాముల వెండి ఉంది.

హరియాణాలో పుట్టి.. మద్రాస్ లో డిగ్రీ : 30 ఏళ్ల వినేశ్ సొంత రాష్ట్రం హరియాణ. ఇక్కడినుంచే పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. అలాంటి వినేశ్ ఆశ్చర్యంగా మద్రాస్ లో డిగ్రీ చదివిందట. ఈ వివరాలను ఆమె అఫిడవిట్ లో చూపారు.

## అరుదైన గౌరవం!

బాధ్యతగా నిర్వహిస్తానని వెల్లడించారు. ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో పౌర విమానయాన వృద్ధిని రామ్మోహన్ నాయుడు వివరించారు. ఈ ప్రాంతంలో వాణిజ్య విమానయానం దాదాపు ఒక శతాబ్దం క్రితమే ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. ఆసియా పసిఫిక్ ప్రాంతం 2035 నాటికి 3.5 బిలియన్ డాలర్లతో అతిపెద్ద విమానయాన మార్కెట్ గా అవతరిస్తుందన్నారు. దీన్ని మరింత పెంచడానికి సభ్య దేశాలు పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఏవియేషన్ లో శరవేగంగా పురోగమిస్తోందన్నారు. 2047 నాటికి విమానాశ్రయాల సంఖ్యను దేశంలో 350–400కి పెంచాలని యోచిస్తోందని తెలిపారు. 2014లో 74 ఎయిర్ పోర్టుల నుంచి 2024లో 157కి భారత విమానాశ్రయ మౌలిక సదుపాయాలు విస్తరించాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## మొదలైన బాబు యుద్ధం

ఇవ్వడం.. ఉదారంగా వ్యవహరించడం వంటివి గమనిస్తే ఆయన ఒక రకంగా బాధితులను ఓదార్చే విషయంలో గత ముఖ్యమంత్రి జగన్తో పోల్చుకుంటే విజయం సాధించారని భావించవచ్చు. కానీ ఇప్పుడు అసలు యుద్ధం చేయాల్సింది కేంద్రం మీద. ఎందుకంటే వరద నష్టం ఎంత జరిగిందని చంద్రబాబు స్వయంగా కేంద్రానికి నివేదిక పంపించారు. 6880 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా చెప్పుకొచ్చారు. ఇక పూర్తిస్థాయి నష్టంపై మరో నివేదిక ఇస్తామని కూడా చంద్రబాబు వెల్లడించారు. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి నివేదిక ఎప్పుడు ఇస్తారు? అనేది పక్కన పెడితే ప్రస్తుతం ప్రాథమికంగా ఇచ్చిన నివేదికను గమనిస్తే 6880 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లందని కేంద్రానికి చెప్పిన నేపథ్యంలో ఈ మేరకు కేంద్రం ఎంత సాయం చేస్తుందనేది ఇప్పుడు ప్రధాన సమస్య. కేంద్రంలోని కూటమిలో చంద్రబాబు కూడా ఉన్నారు. మోడీని బలపరుస్తున్నారు. కాబట్టి ఆ మేరకు సాయం అందించాలి. బీహార్ వంటి రాష్ట్రాల్లో అయితే ఇటువంటి నష్టాలు వచ్చినప్పుడు పూర్తిగా కేంద్రం పైన ఆధారపడి వెంటనే తెచ్చుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు చంద్రబాబు ఏ మేరకు కేంద్రం దగ్గర సక్సెస్ అవుతారు అనేది ఆసక్తిగా మారింది. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల కూడా ప్రస్తావించారు. కేంద్రం నుంచి డబ్బులు తీసుకురావాలని కూడా సూచించారు. అంటే ఇప్పుడు గనక చంద్రబాబు తాను ఇచ్చిన ప్రాథమిక అంచనా ప్రకారం అయినా 6880 కోట్లలో సగమైన తీసుకురాకపోతే రాజకీయంగా ఆయన కు ప్రతిపక్షాల నుంచి విమర్శలు తప్పించుకునే అవకాశం కనిపించట్లేదు. అదే సమయంలో కేంద్రంలో మద్దతు ఇచ్చి కూడా ఏమీ సాధించలేకపోయారన్న విమర్శలు ఎదుర్కోవడం ఖాయం. చూడాలి మరి ఏం చేస్తారో.

రాజకీయం చేయడం నామోషీ...బాబు మాటలకు అర్థం ?

రాజకీయాలు ఈ రోజుల్లో చేయడం నాకు అయితే నామోషీగా ఉంది. ఈ రాజకీయాలు అవసరమా అన్న ఆవేదన కూడా ఉంది అని బాబు అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు తీరు మరీ దిగజారుడుగా ఉందని ఆయన వైసీపీ అధినేత జగన్ మీద పరోక్ష వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ముసుగులో నేరస్తులు వస్తున్నారని వారిని ఎదుర్కోవడం రాజకీయాలను చేయడం అంటే నామోషీగానే ఉంది అని ఆయన అన్నారు. ఆయన మాటలలో అర్థాలు ఏంటి అంటే జగన్ నేరస్తుడు అని ఆయన పార్టీ ఏపీలో భ్రష్టు పట్టించే రాజకీయం చేస్తోంది అని. ఆ విధంగా జగన్ మీద వైసీపీ మీద బాబు విమర్శలు చేస్తూ ఈ రోజుల్లో తనలాంటి వారికి రాజకీయాలు చేయడం అంటే నామోషీయే అని చెప్పారన్న మాట. అయితే బాబు అర్థం చేసుకోవాల్సింది ఏంటి అంటే కాలం మారింది. అన్ని రంగాలలో కొత్త మార్పులు వస్తున్నాయి. బాబు రాజకీయం మొదలెట్టే టైంలో చాలా మంది రాజకీయ దిగ్గజాలు ఉన్నారు. వారిని చూసిన బాబు ఈ రోజుకీ రాజకీయం చేయడం ఒక రికార్డు అయితే మారిన కాలంతో మారిన రాజకీయ విలువలతో రాజకీయం చేయడమూ ఒక సవాల్ గానే చూడాలి. బాబు అదే అంటున్నారు. తాను ఎంతో మందిని రాజకీయంగా చూశాను కానీ వైసీపీ వంటి పార్టీని చూడలేదని. ఇదికూడా నిజమే అనుకున్నా రాజకీయాల్లో మార్పులు ఎవరూ కోరుకున్నట్లుగా ఉండవు. ఆ మాటకు వస్తే ఇతర రంగాలలోనూ అలాగే ఉంటుంది. రాజకీయం చేయడం అంటేనే కత్తి మీద సాము లాంటి వ్యవహారమే. చంద్రబాబు తొలిసారి ఎమ్మెల్యే అయిన నాటికీ ఈ రోజుకీ పరిస్థితులు ఒకేలా ఉన్నాయా అన్నది కూడా ఒక ప్రశ్న. ఇంకా చెప్పుకుంటే టీడీపీ పెట్టిన నాటికీ ఈ రోజుకీ ఆ పార్టీ గమనం ఎలా ఉందో కూడా ఆలోచించాల్సిన విషయమే. ఇక్కడ బాబు నోటి వెంట ఈ మాటలు రావడమే విచిత్రం. చాలా మంది నేతల కంటే బాబు అప్టూ డేట్ గా ఉంటారు. అందుకే ఆయన దశాబ్దాలుగా రాజకీయాలు చేయగలుగుతున్నారు. బాబు అందరితో సర్దుకుపోయిన వారే. మరి జగన్ తో ఎందుకు లడాయి అంటే అది అధికారం కోసం పోరాటం. జగన్ ని ఫ్యాక్షనిస్టు అన్నా నేరస్థుడు అని ముద్ర వెసినా కూడా ఆయనకంటూ జనం ఉన్నారు నలభై శాతం ఓటు బ్యాంకు ఉంది. ప్రత్యర్ధి ఇలాగే ఉండాలని బాబు సహా ఎవరూ కోరుకోలేరు. అలాగని ప్రత్యర్ధి దిగజారుడు పాలిటిక్స్ చేస్తున్నారు అని నిందించినా ఈ కాలంలో వైసీపీని అభిమానించే వారి ఆదరణ తగ్గేది కూడా ఉండదు. బాబు రాజకీయంగా ఇంకా ముందుకు సాగాలంటే జగన్ ఏమిటి ఇంకా చాలా మందిని చూడాలి, చాలా పరిస్థితులను కూడా చూడాలి. అలాగని జగన్ ఏమీ బాబు చెప్పినట్లుగా చెడ్డవారు కాదు, అది బాబు అభిప్రాయం మాత్రమే. వైఎస్సార్ కాలం నాటి బాబు వైఎస్సార్ కొడుకుతో పోరాటం చేస్తున్నారు అంటే అందులో మెచ్చుకోలూ ఉంది. అదే సమయంలో ఈ రకంగా తరాల మధ్య అంతరాలతో వచ్చే ఇబ్బందులూ ఉంటాయి. ఏది ఏమైనా నామోషీగా ఉంది అన్నా బాబు రాజకీయం ఆగదు, ఆయన జోరూ ఆగదు, అదే సమయంలో వైసీపీని జగన్ ని విమర్శించినా ఆ పార్టీ విధానాలూ మారవు. ఇవన్నీ జస్ట్ పొలిటికల్ గా చేసుకునే జనరల్ కామెంట్స్ గానే అంతా చూస్తారు.ఖ

## జగన్ మైండ్ సెట్ మారాలి !

క్షేత్రస్థాయిలో నాయకులకు విలువ ఇవ్వకపోవడం, క్షేత్రస్థాయి నాయకులను పట్టించుకోకపోవడం, తాను చెప్పిందే వాస్తవమని భావించటం అనేది ఎక్కువగా జరుగుతున్న ప్రక్రియ. దీనిని మెజారిటీ నాయకులు ఒప్పుకోవడం లేదు. పార్టీ గెలిస్తే ఈ విధానం కొంత సమర్ధ నీయంగా ఉండేది. కానీ పార్టీ దారుణంగా ఓడిపోయిన తర్వాత కూడా ఇంకా జగన్ మైండ్ సెట్ మారకపోవడం ఇప్పటివరకు జిల్లా స్థాయిలో ఇన్చార్జీలను కూడా నియమించకపోవడం అదేవిధంగా నియోజకవర్గాల్లో మార్పులు చేసినా కూడా ఇప్పటివరకు తిరిగి ఎవరి స్థానాలకు వారిని పంపించకపోవడం చర్చకు వస్తున్నాయి. ఎవరు సత్తా ఏమిటో గుర్తించకపోవడం వంటివి పార్టీలో నిరంతరం రగులుతూనే ఉన్నాయి. ఇదే విధానం కొనసాగిస్తే పార్టీ దారుణంగా దెబ్బతింటుందనేది మెజారిటీ నాయకుల అభిప్రాయం. అందుకే జగన్ మైండ్ సెట్ మారాలి అనేది ఎక్కువమంది నాయకులు కార్యకర్తలు చెబుతున్న మాట. దీనికితోడు జగన్ తన చుట్టూ ఒక కోటరీని నిర్మించుకుని అందులోనే ఉంటున్నారని దీంతో ఆయన ఏం చేయాలనుకున్నా ఆ కోటరీ చెప్పిందే వింటున్నారనేది ప్రధాన విమర్శ. అలా కాకుండా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది నాయకులు కార్యకర్తలు ఏమనుకుంటున్నారు అనేది ఆయన గమనించి దాని ప్రకారం వ్యవహరించాలని కోరుకుంటున్నారు. ఇదే జరిగి ఉంటే పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదన్నది కొందరు చెబుతున్న మాట. ఈ నేపథ్యంలోనే కోటరీ రాజకీయాలకు స్వస్తి చెప్పి అందరినీ కలుపుకొని పోయేలా.. మెజారిటీ నాయకుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకునేలా జగన్ వ్యవహరించాలని ఎక్కువమంది సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ మైండ్ సెట్ మారాలని కోరుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం విశేషం. ప్రస్తుతం వైసీపీ అధినేత కూడా ఈ దిశగానే ఆలోచన చేస్తున్నారని అంటున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

## బీజేపీలోకి ఆదిమూలం జంప్ !

వేధించడంతోపాటు.. పలుమార్లు హోటల్‌కు పిలిచి లైంగికంగా అత్యాచారం చేశారని టీడీపీ మహిళా నాయకురాలు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అది కూడా హైదరాబాద్ లో కావడం గమనార్హం. దీంతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఆవెంటనే.. ఆదిమూలంపై వేటు వేశారు. అయితే.. ఇదే ఆయనను హర్ట్ చేసినట్టు ఆదిమూలం అనుచరులు చెబుతున్నారు. కనీసం వివరణ కూడా తీసుకోకుండానే కోనేటిపై వేటు వేశారని అప్పట్లోనే ఆదిమూలం అనుచరులు, కుటుంబ సభ్యులు కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇక, పార్టీలో ఉండడం వల్ల ప్రయోజనం లేదని భావించిన ఆదిమూలం.. తనకు తెలిసిన మిత్రుడి ద్వారా.. బీజేపీ లోకి జంప్ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం చెన్నైలోనే ఉన్న ఆదిమూలం.. అక్కడి రాష్ట్ర బీజేపీ చీఫ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న తన స్నేహితుడి ద్వారా.. ఈ విషయంపై ఇప్పటికే రాయబారాలు నెరుపుతున్నట్టు తెలిసింది. తన తప్పు లేదని.. తన వయసును పరిగణనలోకి తీసుకున్నా.. ఆ విషయం తెలుస్తుందన్నది కోనేటి వాదన.

## హిందీకి ప్రాధాన్యత ఎందుకు..?

నిర్ణయించుకోవడానికి వారికే అనుమతివ్వాలని అన్నారు. ఇలా బలవంతంగా రుద్దడాన్ని 'భాషా చావినిజం'గా అభివర్ణించారు. ఇతర భారతీయ భాషలతో పోటీ పడకుండా దేశంలో హిందీకి ఆదరణ పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంమంత్రి చేసిన ప్రకటనపై ఆయన స్పందించారు. హిందీ ఇప్పుడు ఉపాధి, సాంకేతికతతో ముడిపడి ఉందని, భారత ప్రభుత్వం కూడా అన్ని కొత్త యుగం సాంకేతికతలను హిందీతో అనుసంధానించడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందని షా చెప్పారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ తమకు హిందీ ఆమోదం ఏం అవసరమని నిలదీశారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ మొదలైన వాటి ప్రమోషన్‌ను ఎందుకు పెంచకూడదు? భారతదేశంలోని 22 అధికారిక భాషలలో హిందీ ఒకటి. హిందీని మాత్రమే ప్రమోట్ చేయడం ఎందుకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అయితే.. హిందీ భాషపై కేంద్రాన్ని కేటీఆర్ తప్పుపట్టడం ఇదే మొదటి సారి ఏం కాదు. గతంలోనూ ఆయన కేంద్రంపై విమర్శలు చేశారు. కేంద్ర నిర్ణయాన్ని తప్పుబట్టారు. 2022లో కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో పాటు అన్ని సాంకేతిక, సాంకేతికేతర విద్యాసంస్థల్లో హిందీ మీడియం మార్చేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. కేంద్ర ఉద్యోగాల అర్హత పరీక్షల్లో హిందీ, ఇంగ్లిషులో ప్రశ్నలు రావడంతో ప్రాంతీయ భాషల్లో విద్యనభ్యసించే విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

## సీతారాం ఏచూరి ఇక లేరు

సీతారాం ఏచూరికి ఇటీవలే క్యాటరాక్ట్ ఆపరేషన్ కూడా అయింది. అయితే.. ఇన్‌ఫెక్షన్ పోయేందుకు వినియోగించిన మందులు ఫలితాలనివ్వలేదు. దాంతో జపాన్ దేశం నుంచి కూడా ప్రత్యేక మెడిసిన్ తెప్పించారు. అయినప్పటికీ అవి కూడా పనిచేయకపోవడంతో ఈ రోజు తుదిశ్వాస విడిచారు. దీంతో దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సీతారం ఏచూరి 1952లో చెన్నైలో జన్మించారు. ఆయన పూర్తిపేరు

## పెళ్ళయ్యి 20 రోజులు కాలేదు

### పసుపు పారాని ఆరక ముందే మృత్యు ఒడిలోకి

భర్తే చంపేసాడంటున్న బంధువులు

ముక్తేశ్వరం- తొత్తరమూడి, బాలయోగి కాలనీకి చెందిన యువతి హైదరాబాద్ లో మృతి








**అయినవిల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. పెళ్లి చేసుకుని నెల రోజులు కూడా నిండక ముందే.. ఓ వ్యక్తి తన భార్యను అత్యంత దారుణంగా చంపేశాడు. తన భర్త గొంతు నులిమి, చెవిపై బలంగా కొట్టడంతోనే రక్తం కారి నా సోదరి చనిపోయిందని అయినవిల్లి మండలం తొత్తరమూడి బాలయోగి కాలనీకి చెందిన మృతురాలి సోదరుడు కుడిపూడి రమేష్ బలంగా అరోపిస్తున్నాడు.

వివరాల్లోకెళితే.. అయినవిల్లి మండలం తొత్తరమూడి బాలయోగి కాలనీకి చెందిన కుడిపూడి రమ్య సత్యప్రియ కు ఆగష్టు 18 వ తేదీన అమలాపురం రూరల్ మండలం వేమవరం– నామాల వారిపాలెంకు చెందిన కొప్పిశెట్టి వెంకటసాయితో వివాహం అయ్యింది. వెంకటసాయి హైదరాబాదు పఠాన్ చెరువులో ఎలక్ట్రీషన్ గా పని చేస్తున్నాడు. అమ్మాయి తొత్తరమూడిలో బట్టల షాపులో పనిచేసేది. పెళ్లైన తరువాత తొలిమాటు, అప్పగింతల వరకూ ఇరువురి బంధువుల మధ్య అన్నీ సవ్యంగానే జరిగాయి. తరువాత అమ్మాయి తల్లిదండ్రులు గత నెల 30వ తేదీన చివరి శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతానికి పంపమని అబ్బాయిని కోరడంతో లేనిపోని సాకు చెప్పి రాత్రికి రాత్రే హైదరాబాద్ తీసుకువెళ్లిపోయాడని సోదరుడు రమేష్ తెలిపాడు. అక్కడికి వెళ్ళి నా సోదరి ఫోన్ చేసే వరకూ హైదరాబాదు తీసుకెళ్ళిన సంగతి నాకు తెలియదని చెప్పాడు. అనంతరం వారం రోజులు ఫోన్లో మాట్లాడేదని అదికూడా అమ్మాయికి ఫోన్ ఇవ్వకుండా వాళ్ళ ఫోన్ నుంచే మాట్లాడించే వారన్నారు. తరువాత ఏం..జరిగిందో ఏమో గానీ.. గత మూడు రోజుల నుంచీ ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తలేదని.. తిరిగి నాకు ఫోన్ చేసి ఏమి తెలియనట్లు మీ చెల్లికి ఏమైనా అనారోగ్యం ఉందా అని అడిగారని సోదరుడు రమేష్ తెలిపాడు. ఈ నెల 10 వ తేదీన మంగళవారం ఫోన్ చేసి మీ చెల్లి చనిపోయిందని చెప్పారని కన్నీటి పర్యంతమయ్యాడు. కావాలనే నా చెల్లిని భర్త వెంకట సాయి, ఆడపడుచు కలిపి చంపేసారని రమేష్ ఆరోపిస్తున్నాడు. మృతదేహాన్ని రేపు స్వగ్రామం తొత్తరమూడి తీసుకువస్తున్నట్లు రమేష్ తెలిపారు.. నా చెల్లెలు మృతి పట్ల పలు అనుమానాలున్నాయని.. మాకు న్యాయం చేయాలని మృతురాలి సోదరుడు రమేష్ కోరుతున్నాడు.

ఏచూరి సీతారామారావు. 1975లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఆయన స్వస్థలం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ. పదో తరగతి వరకు ఆయన హైదరాబాద్‌లో చదివారు. ఆ తరువాత ఢిల్లీ స్టీఫెన్స్ కాలేజీలో బీఏ హానర్స్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా మూడుసార్లు వరుసగా ఎన్నికయ్యారు. 1985లో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ మెంబర్‌గా సెలక్ట్ అయ్యారు. ఆ తరువాత 1999లో పొలిట్ బ్యూరోలో ఆయనకు చోటు లభించింది. 2005లో తొలిసారి బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కాగా.. 2015, 2018,2022లో మూడుసార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

## ర్యాపిడో రైడర్స్ సమస్యలు

పెంచాలన్నారు.రైడర్స్ అందించిన సేవలపై జీఎస్టీ కట్ చేస్తున్నారని, జీఎస్టీ కంపెనీ భరించాలని డిమాండ్ చేశారు. విజయవాడ, హైదరాబాద్ లో అమలు చేస్తున్న రేట్ కార్డును అమలు చేయాలని కోరారు. ర్యాపిడో రైడర్స్ గంజాయి, బ్లేడ్ బ్యాచ్, మద్యం సేవించే ఖాతాదారులతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వచ్చే ఆదాయంలోనే బండి మెయింటైన్స్ కు తీయాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాజమండ్రిలో 500 మందికి పైగా ర్యాపిడో రైడర్స్ చాలీచాలని ఆదాయంతో జీవిస్తున్నారని వివరించారు. తమ పరిస్థితి గమనించి ర్యాపిడో యాజమాన్యం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యపై రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ర్యాపిడో సంస్థలో అనేక ఇబ్బందులతో పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ర్యాపిడో యాజమాన్యం చిన్నచిన్న తప్పులకే రైడర్స్ ను సస్పెండ్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైడర్స్ పై చేస్తున్న వేధింపులు ఆపాలని కోరారు. ర్యాపిడో సంస్థకు సమయం కేటాయిస్తున్న తమకు పిఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ర్యాపిడో రైడర్స్ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు.ఈ నిరసనలో జి. శ్రీధర్, టి శ్రీకాంత్,హర్ష,నాగరాజు,ఓమ్ శేషాద్రి, తరుణ్,వీర్రాజు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్



**అమలాపురం రూరల్ – విశ్వం వాయిస్**

ఇటీవలే విజయవాడ లో వరదలు వల్ల అనేక మంది ఇంటిలోనుండి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో వరద బాధితులకు అండగా నివలనే సంకల్పంతో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎర్ర వంతెన,అమలాపురం చెందిన ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు ఆరు వందల మందికి బిస్కెట్లు,బ్యాన్స్, ఫ్రూట్స్,వాటర్ బాటిల్స్,యూనియన్ గౌరవ అధ్యక్షులు బొంతు బాలరాజు చేతులు మీదగా బాధితులకు అందజేయడం జరిగింది. ఆటో కార్మికులుగా ప్రజలు పడే కష్టం తెలిసిన వాళ్ళుగా యూనియన్ సభ్యులు తమ తమ విరాళంతో వరద బాధితులకు అండగా నిలిచారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ విజయవాడ వరద బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తమకు తోచిన సాయన్ని అందజేయాలని కోరారు. వరద బాధిత కుటుంబాలకు అండగా నిలిసిన ది.కోనసీమ ఆటో వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సభుల్ని పలువురు అభినందించారు.

## ఎడిటర్ వాయిస్

# రెండు ప్రపంచాలు


నయా ఉదారవాద ఆర్థిక సంస్కరణలు భూగోళాన్ని రెండు ప్రపంచాలుగా విడగొట్టిన తీరును, ధనిక-పేదల మధ్య అంతరాలను పెంచిన వైనాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) తాజాగా విడుదల చేసిన 'ప్రపంచ వాణిజ్య నివేదిక-2024' అద్దం పట్టింది. డబ్ల్యుటిఓ ఆవిర్భవించిన తరువాత గత 30 ఏళ్ల కాలంలో (1995-2023) సాధించిన అభివృద్ధిని వివరించడం ఈ నివేదిక లక్ష్యం! దానికనుగుణంగానే నివేదిక నిండా గణాంకాలను ఏకరవు పెట్టారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల మీద నయానా-భయానా రుద్దిన సరళీకరణ ఆర్థిక విధానాలు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే, నిజాన్ని దాచిపెట్టలేకపోయారు. పెట్టుబడిదారీ విధానం అమలులో అనివార్యంగా మారే సంక్షోభాలు, అవి సృష్టించే సంక్లిష్ట పరిస్థితులను ప్రస్తావించక తప్పని స్థితి! దేశాల మధ్య అంతరాలనే కాదు, ఆ దేశాల్లోని ప్రజల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతల్ని పేర్కొనక తప్పలేదు! 'ద్రవ్యోల్బణాన్ని సవరించిన తరువాత ప్రపంచ తలసరి ఆదాయం ఈ 30 ఏళ్ల కాలంలో 65 శాతం పెరిగింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థల ఆదాయం రెండు నుండి మూడు రెట్లు పెరిగింది. ఇది వివిధ దేశాల్లో పేదరికాన్ని తగ్గించింది. విద్యను, ఆరోగ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది' అని ప్రారంభంలో నివేదిక పేర్కొంది. ఇటువంటి మాటల గారడితో నింపివేసినప్పటికీ, 'అనేక దేశాల్లో ఆదాయ పంపిణీలో తీవ్ర అసమానతలు ఉన్నాయి.' ప్రపంచ వ్యాప్తంగా 71.2 కోట్ల ప్రజానీకం ఇంకా తీవ్ర దారిద్ర్యంలో మగ్గుతున్నారు', 'కోవిడ్ సమయంలో కొందరి ఆదాయం అనూహ్యంగా పెరిగింది' అన్న వ్యాఖ్యలు అసలు వాస్తవాన్ని బట్టబయలు చేస్తున్నాయి.

ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో తక్కువ, మధ్య ఆదాయ దేశాల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని చెప్పిన డబ్ల్యుటిఓ 2009వ సంవత్సరం తరువాత జిడిపి తగ్గుదల, నిరుద్యోగం, పేదరికం పెరగడం వంటి ప్రతికూల ఫలితాలకు మాత్రం తొలుత ఆర్థిక సంక్షోభాన్ని, ఆ తరువాత కరోనాను కారణంగా చూపింది. 'స్వేచ్ఛా వాణిజ్యం ప్రపంచ వ్యాప్తంగా సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించింది. పేదరికాన్ని నివారించడంలో కీలక పాత్ర పోషించింది. అయినా, అనేకమంది వ్యక్తులు, ప్రాంతాలు, వ్యవస్థలు ఈ విధానం నుండి ప్రయోజనం పొందలేకపోతున్నారు' అని పేర్కొంది. అంతేకాదు, ప్రపంచ జనాభాలో 13 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ప్రాచ్య దేశాలను లీస్ట్ డెవలప్డ్ కంట్రీస్ (ఎల్.డి.సి)లుగా పేర్కొనడంతో పాటు ఈ దేశాల్లో అంతరాలు తగ్గడానికి బదులుగా మరింతగా పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. కొన్ని ఆసియా దేశాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని తెలిపింది. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్నట్టు ఈ విషయాలనే చెబుతూ, ప్రజల కష్టాలకు, కడగళ్లకు కారణం వివరిస్తూ, పరిష్కార మార్గాన్ని చూపుతున్న వారిని తప్పుడు ప్రచారం చేస్తున్నవారిగా చిత్రీకరించడానికి డబ్ల్యుటిఓ ప్రయత్నించింది. 'ఈ విధానాలు పేద దేశాలకు, పేద ప్రజలకు వ్యతిరేకం. ఇవి కొన్ని దేశాల, కొందరు వ్యక్తుల లాభాలను మాత్రమే పెంచుతాయి. కోవిడ్ సమయంలో అనుభవించిన కష్టాలకూ ఇవే కారణం' అని ప్రపంచీకరణను వ్యతిరేకించే కొందరు 'అదే పనిగా ప్రచారం చేస్తున్నారు' అని నివేదికలో డబ్ల్యు.టి.ఓ పేర్కొంది. పెరుగుతన్న అసమానతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకతను అధిగమించడానికి ఇప్పటిదాకా వ్యతిరేకించిన సంక్షేమ పథకాలనే డబ్ల్యు.టి.ఓ ఏకరువు పెట్టింది. కార్మికులకు రాయితీలు ఇవ్వడం, ఉచిత విద్య, వైద్యం, తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులు అందచేయడం, నిరుద్యోగులకు భృతి చెల్లించడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ చర్యల ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని చెప్పిన ప్రపంచ వాణిజ్య సంస్థ దానిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచ దేశాలు మరింతగా మార్కెట్ గేట్లను తెరవాలని, వాణిజ్యంలో రక్షణాత్మక విధానాలను ఏమాత్రం అనుసరించకూడదని, ఎగుమతులు, దిగుమతుల అంశాలను మార్కెట్‌కు వదిలి వేయాలని సూచించింది. ఈ సూచనలు ఎవరికి మేలు చేస్తాయో, డబ్ల్యు.టి.ఓ వంటి సంస్థలు ఎవరివైపు మాట్లాడుతున్నాయో ప్రత్యేకంగా చెప్పన వసరం లేదు కదా!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# 'ఉక్కు' సంకల్పానికి 'ఏచూరి' ఊతం



సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్ను మూశారు. ఆయన మృతి పట్ల జిల్లాలో వామపక్ష నాయకులు, అభిమా నులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు. శ్వాసకోస, ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఊపిరి తిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో ఏచూరి ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ ఉక్కు సాధన కమిటీ తలపెట్టిన ఉక్కు ఉద్యమానికి సీతారాం ఏచూరి ఊతమిచ్చారు. ఏచూరికి జిల్లా ఉద్యమాలతో కలిగిన అనుబంధాన్ని ఓ సారి అవలోకన చేసుకుందాం. ఏచూరి కడప జిల్లాకు మూడు పర్యా యాలు వచ్చారు. 2017 డిసెంబర్ 13న కడప జిల్లా పరిషత్ ప్రాం గణంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన సంగతి తెలిసిందే. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీని అమలు చేయ డంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అప్పటి టిడిపి సర్కారు చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ ప్రసంగించడం ఆకట్టుకుంది. 2014 నుంచి 2017 వరకు జిల్లా, రాష్ట్ర స్థాయి ఉద్యమానికి పరిమితమైన ఉక్కు ఉద్యమం ఒక్కసారిగా జాతీయ స్థాయి ఉద్యమంగా మార్చడంలో సఫలీకృతులు కావడం జిల్లా ప్రజల ప్రశంసలను అందుకుంది. ఈ సందర్భంగా ఆయన బహిరంగసభను ఉద్దేశించి ప్రసంగించారు. విశాఖ ఉక్కు స్ఫూర్తితో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయ డానికి సంబందించి ప్రత్యేక ఉద్యమ ప్రణాళికను సిద్ధం చేశామని దిశానిర్దేశం చేయడం ఉత్సాహపరిచింది. అప్పటి కేంద్రలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాల తీరును పరిశీలిస్తే వాగ్దానాల అమలు ఒట్టి మాటేనని చెప్పారు. పార్లమెంటు లోపల, వెలుపలా ఒత్తిడి తేవాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. పాలకులను అడుక్కుంటే వాగ్దా నాలను అమలు చేయబోరని, ఉద్యమిస్తేనే సాకారమవుతాయని పిలు పునిచ్చారు. 2020 మార్చి ఏడవ తేదీన కడప నగరంలోని మున్సిపల్ మైదానంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఆర్‌సి ఉద్యమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని బిజెపి తీసు కొచ్చిన వివక్షపూరిత ఎన్ఆర్‌సి చట్టాలను తూర్పారబట్టారు. చట్టాలు అందరికీ ఒకే విధంగా ఉండాలని, హిందూ, ముస్లిమ్, క్రిస్టియన్ సహా ఇతర సమూహాలకు ఒక్కో రకంగా ఉంటే వాటిని చట్టాలు అనలేమని గుర్తు చేశారు. ఇటువంటి వివక్షపూరిత రాజకీయాలను నిరసించారు. ఇటువంటి విభజన శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అభ్యుదయ శక్తులు వివక్షా పూరిత రాజకీయాలను ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు. 2010 డిసెంబర్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై బహిరంగ సభను ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి కూడా కావడంతో ఆయన ప్రసంగం యువతను ఉర్రూతలూగించింది. ఏదేమైనా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కడప జిల్లా ప్రజలు కష్టాలు, పోరాటాల్లో ఉన్నప్పుడల్లా తాను ఉన్నానంటూ అండగా నిలుస్తూ ప్రోత్సాహించడం ఎంతైనా గుర్తుంచుకోదగిన తీపిగుర్తుగా పేర్కొనొచ్చనడంలో సందేహం లేదు.

**విప్లవ సూర్యుడికి వీడ్కోలు :** శనివారం కేరళ వ్యాప్తంగా సంతాప సభలు తిరువనంతపురం: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా శనివారం కేరళ రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం సభలు నిర్వహించనుంది. మూడు రోజుల పాటు ఎలాంటి పార్టీ కార్యక్రమాలు ఉండవని సీపీఎం ప్రకటించింది. ఏచూరి మృతి పట్ల పలువురు నేతలు సంతాపం తెలిపారు. సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, ఆ లోటు పూడ్చలేనిదని సీపీఎం సీనియర్ నేత, కంట్రోల్ కమిషన్ సభ్యుడు ఏకే పద్మనాభన్ అన్నారు. సీతారాం మనసంతా నింపుకునే సహచరుడు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలతో అత్యంత సన్నిహిత సంబంధాలను నెలకొల్పడంలో ఏచూరి ప్రధాన పాత్ర పోషించారు. పార్టీ మరో అఖిల భారత సమావేశానికి సన్నద్ధమవుతున్న తరుణంలో ఆయనను కోల్పోవడం విచారకరమని పద్మనాభన్ అన్నారు. దేశానికి, వామపక్షాలకు, పార్టీకి మరింత ఉనికిని కల్పించాల్సిన కీలక దశలో కామ్రేడ్ వెళ్లిపోయారని మంత్రి పి.రాజీవ్ అన్నారు. సైద్ధాంతిక స్పష్టతతో, రాజకీయ స్పష్టతతో నిలబడగలిగారని, ఎలాంటి సంక్షోభంలోనూ కుంగిపోకుండా కమ్యూనిస్టు ఉద్యమాన్ని నడిపించగలిగారని పి.రాజీవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కార్యదర్శి ఎంవీ గోవిందన్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి పార్టీకి పెద్ద బలం అని గుర్తు చేసుకున్నారు. ఏచూరి మరణం దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వామపక్ష ఉద్యమానికి తీరని లోటు. తన జీవితమంతా కూలీలకే అంకితం చేసిన వ్యక్తి. ఏచూరి ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతకర్త. పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. పార్లమెంటు లోపలా, బయటా పేదల కోసం పోరాడారు. చివరిసారి నేను ఆయనను చూసినప్పుడు%ౌ% ఏచూరికి వెళ్లేందుకు ఎక్కువ సమయం ఉండకపోవచ్చని వైద్యులు తెలిపారు. ఆయన్ను చూడ్డానికి వెళ్లి.. ఇలా రోదించాల్సి వస్తుందని అనుకోలేదని గోవిందన్ తీవ్ర ఆవేదన చెందారు. ఏచూరి స్మృతులు తనను ఉర్రూతలూగిస్తాయి. ఏచూరితో కలిసి పనిచేయడం నా జీవితంలో అత్యంత ముఖ్యమైన అనుభవంగా భావిస్తున్నా. మూడు రోజుల పాటు పార్టీ అధికారిక కార్యక్రమాలు ఉండవు. ఈ మూడు రోజులూ రాష్ట్రవ్యాప్తంగా సంతాప దినాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. సీతారాం ఏచూరి మృతిపై కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ భావోద్వేగానికి గురయ్యారు. ఏచూరి అకాల మరణం భారత ప్రజాతంత్ర లౌకిక శక్తులకు తీరని లోటు అని, తాము సన్నిహిత మిత్రుడిని కోల్పోయామని అన్నారు. చాలా ఏళ్ల పాటు రాజ్యసభలో కలిసి పనిచేశారు. ఆయన ప్రసంగం కోసం వేచి వుండేవారమని ఆంటోనీ గుర్తు చేసుకున్నారు. ఇండియా బ్లాక్ ఏర్పాటుకు మొదటి నుంచి ఏచూరి ముందున్నారని గుర్తు చేసుకున్నారు. ఏచూరి మృతి వ్యక్తిగతంగా, రాజకీయంగా చాలా బాధాకరమని ఎంపీ కొడికున్నిల్ సురేష్ అన్నారు. పార్టీలకు అతీతంగా సామరస్యం కోసం ప్రయత్నించిన ప్రముఖ నాయకుడు ఆయన. పేదలు, బలహీనవర్గాల కోసం ఎప్పుడూ తన గొంతును వినిపించేవారు. ఏచూరి తన రాజకీయ జీవితాన్ని అంకితభావం, సరళతతో ఉజ్వలంగా మార్చుకున్నారు. ఏచూరి మరణం భారతదేశానికి, దేశానికి తీరని లోటు అని అన్నారు. నిష్ణాతుడైన పార్లమెంటేరియన్‌గా ఏచూరి ఓ వెలుగు వెలిగారు. విశాల ప్రజాస్వామిక స్పృహకు ఆయన పునాది అని రమేష్ చెన్నితాల తన సంతాపం తెలియజేశారు. తాను నమ్మిన ఉద్యమ ఆశయాల కోసం చివరి వరకు జీవించిన నాయకుడు సీతారాం ఏచూరి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ సంతాపం తెలిపారు. రాజ్యసభ ఎంపీగా ఆయన చేసిన కృషి పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రశంసలు అందుకుంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా నిర్మాణాత్మకమైన కృషి చేశారని సురేంద్రన్ అన్నారు.

## శ్రీలక్ష్మి సిద్ధివినాయక ఆలయం వద్ద

# గణపతి కల్యాణం




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక నాళంభీమరాజువీధిలో వేంచేసియున్న చారిత్రక 174ఏళ్ల శ్రీ లక్ష్మి సిద్ధి వినాయక ఆలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సాయంత్రం గణపతి కళ్యాణంలో కమిటి మరియు భక్తులు దంపతులచే కళ్యాణం చాలా భక్తి శ్రద్ధలతో ,శాస్త్రియుక్తంగా వేదపండితులచే గణపతి కళ్యాణం జరిగాయి.ఈ సంధర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శెట్టి జగదీష్ మాట్లాడుతూ రాజమండ్రిలో చారిత్రక ప్రసిద్ధి కలిగిన 174 ఏళ్ల శ్రీ లక్ష్మి సిద్ధి వినాయక ఆలయంలో కోరిన కోర్కెల తీర్చే గణపతి ఆయనను చాలా నిష్ఠగా పూజిస్తూ.. ఉత్సవాలు మొదటి రోజు నుంచి కల్యాణం, మరియు ఈ వేడుకలకు సుమారు అదే రోజు 15000 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని,విశిష్ట పూజలు,మరియు కళ్యాణంలో దంపతులు పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం గణపతి కళ్యాణం లో మాటూరి సిద్ధార్థ దంపతులు,పలువురు దంపతులు కళ్యాణం లో పాల్గొని పూజలు నిర్వహించారు.గురువారం ఉదయం 7 గంటలకు చందనాభిషేకం, ఉదయం 9 గంటలకు పల్లకి సేవ సాయంత్రం 7 గంటలకు డ్యాన్స్ బేబీ డాన్స్ ఉంటాయన్నారు. 13వ తేదీ ఉదయం 9 గంటలకు కుంకుమార్చన, 14వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు, సాయంత్రం 6 గంటలకు పంచామృత అభిషేకం, 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఉంజల్ సేవ, 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గణేష్ ఊరేగింపు నిమజ్జనం ఉంటాయన్నారు. 22వ తేదీన భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నాం అని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారని జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాటూరి రంగారావు, మద్ది నారాయణరావు, నల్లం ఆనంద్, బ్రింగ్‌మళ్ల నారాయణ, డాల్డా మురళి, కొత్త రాజేష్, మోతమరి లలిత, కొపర్తి మురళి, పింకేష్ సోహాన్, పెద్దమర్ల బద్రి, నిమ్మలపూడి గోవింద్, ఈఓ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తీర్పు వాయిస్

# నా భార్య 8 మందిని పెళ్లి చేసుకుంది

**కాదు నలుగురే అంటూ లాయర్ ట్విస్ట్ తన భార్య ఎనిమిది మందిని పెళ్లి చేసుకుందని ఓ భర్త కోర్టు మెట్లెక్కాడు**



తన భార్య ఎనిమిది మందిని పెళ్లి చేసుకుందని ఓ భర్త కోర్టు మెట్లెక్కాడు. అందరిని మోసం చేస్తూ పెళ్లిళ్ల మీద పెళ్లిళ్లు చేసుకుందని కోర్టులో పేర్కొన్నాడు. అయితే.. దీనిపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బాధితురాలి తరఫు న్యాయవాది చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. అందరినీ విస్తుగొలిపే ఈ ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. కర్ణాటకలోని హొస్పేట్‌కు చెందిన ఓ వ్యక్తి తన భార్య 8 మందిని పెళ్లి చేసుకుందని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ వేశాడు. తనతో పెళ్లికి ముందే ఆమెకు వివాహాలు అయ్యాయని పేర్కొన్నాడు. అన్ని చేసి మళ్లీ తనపైనే గృహ హింస కేసు పెట్టిందని.. వెంటనే దానిని కొట్టివేయాలని అభ్యర్థించాడు. %ూశ్రీంశీ =ఝు౧% - 35 ఏళ్ల శిక్ష విధించి..419 కోట్ల నష్టపరిహారం ఇప్పించిన కోర్టు.. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతుండగా బాధితురాలి తరఫున వాదించిన న్యాయవాది సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహిళ భర్త ఆరోపిస్తున్నట్లు ఆమె 8 మందిని పెళ్లిళ్లు చేసుకోలేదని. కేవలం నలుగురినే వివాహం ఆడిందని చెప్పుకొచ్చారు. దీంతో అందరూ ఒక్కసారిగా అవాక్కయ్యారు. అంతేకాదు.. అలా ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో వివరించడం ప్రారంభించాడు. ఇదిలా ఉండగా.. ఇంతకుముందు విచారణలో కోర్టుకు ఐదుగురు వ్యక్తులు హాజరై తమనూ ఆమె మోసం చేసిందని చెప్పుకొచ్చారు. గతంలో తమను పెళ్లిచేసుకుందని న్యాయమూర్తి ఎదుట వివరించారు. అప్పుడు సమయాభావం వల్ల న్యాయమూర్తి కేసును వాయిదా వేశారు. తాజా విచారణలో ఆ ఐదుగురితోపాటు మరో ముగ్గురు వ్యక్తులు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దీంతో జస్టిస్ విస్మయం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో.. తన క్లయింట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కేవలం నలుగురితోనే ఆమెకు వివాహం అయిందని లాయర్ చెప్పారు. స్పీకర్‌కు కీలక ఆదేశాలు మొదటి వివాహం చేసుకున్న తరువాత భర్త చనిపోయాడని, దాంతో మరొకరిని పెళ్లి చేసుకుందని వివరించాడు. చట్టం ప్రకారం విడాకులు తీసుకొని మిగితా వారిని పెళ్లి చేసుకుందని చెప్పాడు. ఈ వాదనలు విన్న జస్టిస్.. ఇరుపక్షాలకూ నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈ నెల 27కి వాయిదా వేశారు. అప్పటిలోగా విచారణ పూర్తి చేసి.. అన్ని ఆధారాలు వెల్లడించాలని ఆదేశించారు. కేసు వినడానికే అదో మాదిరి ఉంటే.. లాయర్ చేసిన వ్యాఖ్యలతో ఈ కేసు చర్చకు దారితీసింది. అటు న్యాయవర్గాల్లోనూ ఈ కేసు మరింత ఆసక్తి కలిగించింది. ఇదిలా ఉంటే.. దర్యాప్తు ద్వారానే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు చెబుతున్నారు.

# మూడో ప్రపంచ యుద్ధానికి రంగం సిద్ధమవుతోందా?

ఇజ్రాయెల్ - హమస్ ఘర్షణకు ఇరాన్ ఎంట్రీ ఇవ్వటంతో మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే పరిస్థితి దాపురించిందని చెప్పాలి. ఒకటి తర్వాత మరొకటి చొప్పున చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మూడో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తుందా? అన్నదిప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పశ్చిమాసియాలో ఒక దేశం ప్రదర్శించిన అత్యుత్సాహం చిలికి చిలికి గాలివానలా మారటం.. అగ్రరాజ్యం.. సంపన్న దేశాలు ఎవరికి వారు తమ ప్రయోజనాలు.. స్వార్థాలు.. రాజకీయాలు మాత్రమే చూసుకోవటమే తప్పించి.. పెద్దరికాన్ని ప్రదర్శించనితనం ఇప్పుడు ప్రపంచ మానవాళికి నష్టం వాలిట్లేలా చేస్తుందా? అన్నది ప్రశ్నగా మారింది. ఇది సరిపోదన్నట్లు మతం కూడా దేశాల మధ్య రంగ ప్రవేశం చేయటంతో పరిస్థితి అంతకంతకూ సీరియస్ గా మారుతోంది. ఇజ్రాయెల్ - హమస్ ఘర్షణకు ఇరాన్ ఎంట్రీ ఇవ్వటంతో మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే పరిస్థితి దాపురించిందని చెప్పాలి. ఇజ్రాయెల్ కు అండగా రంగంలోకి దిగేందుకు అమెరికా ఇప్పటికే రెఢీ కాగా.. అటు ఇరాన్ కు సైనిక సాయం అందించేందుకు రష్యా సిద్ధమైపోతోంది. దీంతో.. ఎప్పుడేం



జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. తాజా పరిణామాలతో స్టాక్ మార్కెట్లు దారుణంగా దెబ్బ తిన్న పరిస్థితి. ఈ మొత్తానికి ఆరంభం కొన్ని నెలల క్రితం ఇజ్రాయెల్ మీద హమస్ దాడి చేయటం.. పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ పౌరుల్ని (ఆడ,మగ, పెద్దా పిల్లా అన్న తేడా లేకుండా చంపేయటంతో మొదలైన రచ్చ అంతకంతకూ ముదురుతోంది. తాజాగా హమస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాను ఇరాన్ లో ఉన్న వేళలో ఇజ్రాయెల్ సీక్రెట్ సంస్థ లేపేయటంతో పరిస్థితి మరింత అదుపుతప్పింది. తమ దేశానికి వచ్చిన అతిథిని మట్టుబెట్టిన ఇజ్రాయెల్ కు తగిన గుణపాఠం నేర్పాలని ఇరాన్ తపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏ నిమిషాన అయినా తమపై యుద్ధానికి ఇరాన్ దిగుతుందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. అలాంటి దాడిని ఎదుర్కోవటానికి ఇజ్రాయెల్ సమాయుత్తమవుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ లో ఇరాన్ తమపై దాడి చేసిన సమయంలో అమెరికా.. బ్రిటన్.. ఫ్రాన్స్.. జోర్డాన్ దేశాలు ఏ రీతిలో అయితే సాయం చేశాయో.. అదే తీరులో అమెరికా.. యూకే తో కలిపి నాటో తరహాలో ఒక కూటమిగా ఏర్పడి ఇరాన్ ను ఎదుర్కోవాలని ఇజ్రాయెల్ ప్రధాని భావిస్తున్నారు. ఆయన దీన్ని అబ్రహామ్ కూటమిగా వ్యవహరిస్తుండటం గమనార్హం. ఇదిలా ఉంటె.. గల్ఫ్ దేశాల్లో ఉన్న తమ సేనల సంఖ్యనను అమెరికా అంతకంతకూ పెంచుతోంది. మరిన్ని విమాన వాహన యుద్ధ నౌకలు.. యుద్ధ విమానాలను ఆ ప్రాంతాలకు పంపుతున్నట్లుగా పెంటగాన్ మూడు రోజుల క్రితమే ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ వాస్తవ పరిస్థితులు ఇలా ఉంటే.. మరోవైపు మూడో ప్రపంచ యుద్ధానికి సంబంధించి జ్యోతిష్యుల మాటల్ని పలువురు పరిగణలోకి తీసుకుంటున్నారు. భారత నోస్ట్రడామస్ గా పేరున్న కుశాల్ కుమార్ అనే జ్యోతిష్యుడు సోమవారం కానీ మంగళవారం నుంచి కానీ మూడో ప్రపంచ యుద్ధం మొదలవుతుందని ప్రకటించటం ఈ ఆందోళనల్ని మరింత పెంచుతోంది. అయితే.. ఆయన మూడోప్రపంచ యుద్ధానికి సంబంధించి డేట్స్ చెప్పటం ఇదే మొదటిసారి కాదు. మొదట 2024 జూన్ 18న మొదలవుతుందని ఒకసారి.. జులై 26 లేదంటే 28 కానీ మొదలవుతుందని లెక్కలు కట్టారు.కానీ.. రెండుసార్లు ఆయన మాట ఫలించలేదు. తాజాగా సోమ.. మంగళవారాల్లో యుద్ధం మొదలవుతుందని పేర్కొన్నారు. ఆయన జోస్యం పలు అంతర్జాతీయ మ్యాగజైన్లలోనూ ప్రచురితం కావటం గమనార్హం. హర్యానాకు చెందిన ఆయన జ్యోతిష్యాలు చెప్పటంలో చాలా పాపులర్. ఆయన మాటకు అంతర్జాతీయ ప్రముఖ మీడియా సంస్థలు ప్రాధాన్యత ఇవ్వటం విశేషం. మరేం జరుగుతుందో చూడాలి.

### రైతులందరూ సామూహికంగా చేస్తేనే ఎలుకలను

# పూర్తిస్థాయిలో నివారించవచ్చు

## రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక అధికారి డి.వెంకటేశ్వర్లు







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రైతులందరూ సామూహికంగా చేస్తేనే ఎలుకలను పూర్తిస్థాయిలో నివారించవచ్చని రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక అధికారి డి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలం గురువారం సోమేశ్వరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి కె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్కేవివై పథకం క్రింద జిల్లా వనరుల కేంద్రం ముమ్మిడివరం వారి సౌజన్యంతో సామూహిక ఎలకల నివారణ పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక అధికారి డి.వెంకటేశ్వర్లు డిడిఏ-ఆర్ఎస్ కే మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా చేస్తేనే ఎలుకలను పూర్తిస్థాయిలో నివారించడానికి అవకాశం ఉంటుందని రైతులందరూ కూడా ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరుస్తూ, సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం వలన రైతులకు ఎటువంటి మేలు జరుగుతుందని రైతులని అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆత్మ పిడివై జ్యోతిర్మయి మాట్లాడుతూ వరిలో విత్తనం వేసిన దగ్గర నుండి కోత కోసే వరకు రైతుకు శత్రువు ఎలుకని వివరిస్తూ, ఎలుకల సంతతిని ఏ విధంగా పెంచుకుంటాయి, రైతులకు వివరించడం జరిగింది. ఒక జత ఎలుకల నుండి సంవత్సరంలో 1200 నుంచి 2,200 ఎలుకల సంతతిని పెంచుకుంటాయని దీనిని రైతులు గమనించి సామూహికంగా ఎలుకలు నివారించకపోతే దిగుబడిపై అధిక ప్రభావం చూపుతుందని రైతులకు విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ ఎం.నందకిషోర్ మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం వస్తున్న తెగుళ్లు పురుగులు గురించి వివరిస్తూ వాటిని నివారణ చర్యలను గూర్చి రైతులకు వివరించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పాము పడతగులు లేదా మా గుడి తెగులు ఎక్కువగా ఆశిస్తుందని దీని నివారణకు గట్లను శుభ్రంగా కలుపు లేకుండా చేయడమే కాకుండా పొలంలో కూడా కలుపు లేకుండా శుభ్రంగా ఉంచాలని రైతులకు తెలియపరుస్తూ ప్రొఫినోకోనోజోల్ 1 ఎమ్ఎల్ లేదా వ్యాలీడమైసిన్ 2 ఎమ్ఎల్ లేదా హెక్సాకనోజోల్ 2 ఎమ్ఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని 200 లీటర్ల మందు ద్రావణమును ఒక ఎకరమునకు బాగా తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని, మరల 15 రోజుల తర్వాత ఒకసారి పిచికారి చేసినట్లయితే ఈ తెగలను పూర్తిగా నివారించవచ్చు అని తెలియపరిచారు. అక్కడక్కడ ఆకు ఎండు తగులు లేదా బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ కనిపిస్తుందని, ఇది కనిపించిన పొలంలో నత్రజని ఎరువులను వేయకూడదని తెలియపరుస్తూ పంట పొలానికి కొత్తగా నీరు పారిస్తూ ప్లాన్టామైసిన్ మందును పిచికారి చేయాలని అన్నారు. .రైతులు ఎవరు కూడా విచక్షణారహితంగా పురుగుమందులను పిచికారి చేయరాదని వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ అవసరమైన మేరకు మాత్రమే పురుగుమందులు పిచికారి చేయాలని పేర్కొన్నారు. జిల్లా వనరుల కేంద్రం నుండి వచ్చినటువంటి ఏవీఎస్ రాజశేఖర్ ఏడిఏ మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణకు వరి నూకలతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నటువంటి బ్రోమాడియోలిన్ ఎలుకుల మందును ఏ విధంగా కలపాలో రైతులకు వివరించారు. ఒక హెక్టారుకు 480 గ్రాములు వరి నూకలలో 10 గ్రాములు వంటనూనె బాగా కలుపుకొని దానిలో 10 గ్రాములు బ్రోమాడియోలిన్ ఎలుకల మందును బాగా పట్టించవలెను. వీటిని 10 గ్రాముల చొప్పున పొట్లం గా కట్టుకుని ముందుగా గుర్తించిన ఎలకల బొరియల దగ్గర పెట్టుకున్నట్లయితే ఎలుక వీటిని తిన్న రెండు మూడు రోజులకు చనిపోవడం జరుగుతుందని రైతులకు విజ్ఞప్తి చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఆలమూరు కే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎలుకల వలన కలుగు నష్టాన్ని గురించి తెలిపారు. ఎలుకలు పై పళ్ళు ప్రతిరోజు కూడా 0.4 మిల్లీమీటర్లు పెరుగుతూ ఉంటాయని ఈ విధంగా పెరుగుతూ ఉంటే అవి కపాలంలో గుచ్చుకుని తనకు తానుగా ఎలుక చనిపోతుందని దీని నుండి రక్షించుకోవడానికి ప్రతి రోజు కూడా ఏదో ఒక వస్తువును పాడు చేస్తూ వాటి పళ్ళను అరగదీసుకుంటూ ఉంటుందని దీనివలన సంవత్సరం పొడవును కూడా ఎలుక ఏదో ఒక దానిని కొరుకుతూ పళ్ళు అరగదీసుకోవాలని రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ఎలుకలు వరి పొలంలో అవి తీసుకునే ఆహారం కన్నా 7,8 రెట్లు ఎక్కువగా వరి ధాన్యాన్ని పాడు చేస్తాయని దీనివలన దిగుబడిపై అధిక ప్రభావం చూపుతుందని,అందువలన రైతులు అందరూ కూడా సామూహికంగా ఎలుకలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి రైతులందరికీ కూడా వరి నూకలలో కలిపిన ఎలుకల మందును అధికారులు మరియు గ్రామ నాయకుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.అదేవిధంగా క్షేత్రస్థాయిలో ముందు రోజు గుర్తించినటువంటి ఎలుకల బొరియలు దగ్గర రైతులచే 10 గ్రాములుగా కట్టిన పొట్లాలను పెట్టించడం జరిగినది. ఈకార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి జే మనోహర్, గ్రామ సర్పంచ్ అరిఫ్, ఉప సర్పంచ్ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యులు కే అప్పారావు,గ్రామ నాయకులు ఎస్ నాగేంద్ర శ్రీనివాస్,గ్రామ వ్యవసాయ సహాయకులు చొల్లంగి హరిబాబు, అజయ్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

### సూర్యబలిజ నూతన కార్యవర్గ

# ప్రమాణస్వీకారం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం సూర్యబలిజ సంఘం (రిజిస్ట్రేషన్ నెంబర్ :- 458/2003), నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం అమలాపురం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు గౌరవ అధ్యక్షులు మద్దుల రవినాగేశ్వరావు, గౌరవ సలహాదారుడు ముద్దుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అమలాపురం సూర్యబలిజ సంఘ అధ్యక్షుడుగా భాస్కర్ల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కాళే సురేష్, సెక్రటరీ గా యండమూరి శివకేశవ, జాయింట్ సెక్రటరీ గా పందిరి శ్రీనివాస్, ట్రెజరర్ గా ధరణికొట శ్రీనివాసరావు,అధికార ప్రతినిధి కాళే వెంకటేశ్వరావు( వెంకన్న ),కార్యవర్గ సభ్యులు గా కోటిపల్లి వీరబాబు, గూడూరి సురేష్, సరిదే రమణ, దుగ్గిరాల లక్ష్మీ నరసింహారావు , ఘంటసాల వీర వెంకట సత్యనారాయణ, యండమూరి రాము, వాల్మీకి వీర్రాజు, అన్నాబత్తుల సత్తిబాబు సభ్యులు గా ప్రమాణస్వీకారం చేశారు....... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాటిపాక గ్రామ సర్పంచ్ కోటిపల్లి రత్నమల, తాటిపాక గ్రామ సూర్యబలిజ సంఘ మాజీ అధ్యక్షుడు మద్దుల కాసుబాబు, ఉమ్మడి తూగో జిల్లా సూర్యబలిజ సంఘం అధికార ప్రతినిధి కాళే వెంకటరత్నం, వై కె అంజిబాబు( చెన్నై ) హాజరైనారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యబలిజ సంఘం కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులుగా ఎదగాలని ప్రజాప్రతినిధులు అధికారులు సహకారం తో సూర్యబలిజ కులస్థులు ముందుకు రాణించాలని కోరారు.... ఆర్థిక, సామజిక,రాజకీయ రంగాలతో పాటు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలలో అర్హులైన సూర్యబలిజ కులస్తుకు వర్తింప చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మరియు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సూర్యబలిజ కులస్తులను బిసి-డి నుంచి బిసి-ఎ కు రిజర్వేషన్ వర్తింప చెయ్యాలని కోరారు... అలాగే ఈ ప్రమాణ స్వీకార సభలో సూర్యబలిజ కులస్తులందరూ అందరూ కలిసి 3 తీర్మాణాలు చేశారు

1) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు ముఖ్య కేంద్రమైన అమలాపురంలో సూర్యబలిజ సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని కోరడం జరిగింది.

2) ఉమ్మడి తూగో జిల్లా లో నామినేటెడ్ పదవుల్లో సూర్యబలిజ కులస్థులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నామినేటెడ్ పదవులు కేటాయించాలని సీఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , అధికార పార్టీ ఎమ్ పి, ఎమ్ ఎల్ ఎ లను కోరుతూ తీర్మానించడం జరిగింది.

3) ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సూర్యబలిజ కులస్తులలో లబ్ధిదారులు అందరికీ కూడా చేరేలాగా చూడాలని తీర్మానం చేయడం జరిగింది.

అలాగే నూతన రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ సూర్యబలిజ సంఘం తీర్మానం చేయడం జరిగింది.... అనంతరం నూతనంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు భాస్కర్ల రామకృష్ణ ఆయన కార్యవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం పట్టణ టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ అభినందనలు తెలియజేశారు ..... ఈ కార్యక్రమంలో కాళే భాస్కరావు( చిన్నబాబు), కాళే కనిక లింగేశ్వరరావు, మద్దుల రమేష్ నాయుడు, మద్దుల తేజ, సరిదే రామరాజు, కోటిపల్లి హరీష్, కాలం రమణ,భాస్కర్ల యేసు రాజు, భాస్కర్ల నాగరాజు, యండమూరి సత్తిబాబు ( ఆటో ), యండమూరి గణేష్, నారింశెట్టి రఘు,దుగ్గిరాల గణేష్,యండమూరి శ్రీనివాస్, సరిదే పెద్ద వెంకన్న, చిన్నపువ్వుల జైరామ్, మద్దుల సంతోష్,గూడూరి అక్షేయ్ కుమార్, కోటిపల్లి పవన్ కుమార్ , కోటిపల్లి సాయి,భాస్కర్ల రవితేజ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

### తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి

# ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు






**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** మండపేట 8 వార్డ్‌లో అకాల విష జ్వరాల కారణంగా బాధపడుతున్న వార్డ్ ప్రజలకు పట్టణ ప్రభుత్వ సిబ్బందితో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిచ్చే ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు 8వార్డ్ ఇంచార్జ్ జొన్నాడ పాపమ్మ 8 వార్డ్ ఇంచార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్ టిడిపి నాయకులు ముమ్మిడివరపు నారాయణరావు జనసేన నాయకులు పైడిమల్ల సతీష్ ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు గారు మారంపూడి సూరిబాబు కొనమంచిలి శ్రీను కొల్లి శ్రీను ఇంటింటికి వెళ్లి వాళ్ళ యోగక్షేమలు తెలుసుకొని జ్వరంతో ఇబ్బంది పడుతున్న వారిని మెడికల్ క్యాంప్ దగ్గరికి తీసుకొచ్చి దగ్గరుండి వైద్యం చేయించడం జరిగింది దీనిలో భాగంగా వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు జొన్నాడ పాపియమ్మ తెలియజేయడం జరిగింది.

### విజయవాడ వరదా బాధితులకు తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

# పెనుముచ్చి సురేష్ రూపాయలు 10,000 సహాయము



**రాజమంద్రి, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ మూంపు ప్రతాలికి ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం, రాజమంద్రి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్లబుచ్చయ్య చౌదరి గారి ఇటివల గ్రామ మండల, ముఖ్య నాయకులతో నియోజకవర్గ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి ముఖ్యంగా చెప్పింది ఏమిటంటే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వరదలు వచ్చినప్పటి నుంచి కంటిమీద కునుకు లేకుండా చాలా కష్టపడుతున్నారని ఆ విషయం మనందరం మరొకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు వారు ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలతో పాటు ప్రతి గ్రామం నుంచి కూడా మన వంతు సహాయం మనల్ని చేయమని వారి కోరడం జరిగింది తద్వారా ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రతి గ్రామం నుంచి మనమందరం కూడా సహాయం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం అని ఎమ్మెల్యే గారు చెప్పడం, జరిగింది ఎవరికి తోచిన సహాయం వారిని చేయమని కోరడం జరిగింది. బొమ్మూరు మా మాజీ సర్పంచ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాత్యేటి శివసత్య ప్రసాద్ ఆధ్వర్యంలో డొనేషన్ చేయడం జరిగింది అలానే నా వంతు సహాయంగా మత్యేటి ప్రసాద్ అన్నకి పదివేల రూపాయలు ఎమ్మెల్యే ఆఫీస్ నందు ఇవ్వడం జరిగింది. మీ పెనుముచ్చి సురేష్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో ఎలుకల నివారణ చెయ్యండి





**రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం చోడవరం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన మరియు ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు గొల్లపల్లి దుర్గాభవాని సామూహిక ఎలుకల నివారణ పై రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు పండించే పంటను ఎలుకలు కొరుక్కు తినడంతో రైతులకు మరింత నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ఎలుకల నుండి రైతు తన పంటను కాపాడుకునే విధంగా ఎలుకుల మందును ఎలుకలు తినే విధంగా బియ్యం,నూకల్లో మందులు కలిపి చిన్న చిన్న పొట్లాలుగా తయారు చేసుకుని రైతులు తమ పొలాల గట్లపై పెట్టుకోవాలని చూసించారు.రైతులందరు ఎలుకల నివారణ చేసుకోవాలని,అలాగే కురుస్తున్న వర్షాలకు పంటలో వచ్చే కొన్ని రకాల తెగుళ్ల నివారణకై ఆర్ బి కే కేంద్రం ద్వారా పలు సూచనలు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు గొల్లపల్లి దుర్గాభవాని,రైతులు మరియు కౌలు రైతులు వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేశవరం అర్.ఓ.బి. కదలిక

## ఎమ్మెల్యే వేగుళ్ళ చొరవ...స్థల సేకరణకు సిద్ధం

### పరిశీలించిన రైల్వే అధికారులు



**మండపేట న్యూస్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో రైల్వే ఓవర్ బ్రిడ్జి లు రెండు నిర్మాణం కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వంద శాతం కేంద్రం నిధులతో వీటిని నిర్మించనున్నారు. స్థల సేకరణ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సివుంటుంది. దశాబ్దాలు గా ఇక్కడ ప్రజలు ఎదురుచూస్తున్న కేశవరం తో బాటు జెడ్ మేడ పాడు లో కూడా అర్ ఓ బి లు నిర్మించనున్నారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీవ్ర కృషి చేశారు. ఆయన చొరవ తో ఇప్పుడు వీటి నిర్మాణం పై కదలిక వచ్చింది. గురువారం కేశవరం, జెడ్ మేడ పాడు ల్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులు పరిశీలన చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ తో బాటు, ఆయా గ్రామ సర్పంచ్ లు,రామచంద్రపురం ఆర్డీఓ సుధా సాగర్, మండపేట తహసిల్దార్ తేజేశ్వరరావు లు ఈ పరిశీలన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశ వరం లో ఇప్పుడు వున్న రైల్ గేటు కు కొద్దిగా ముందర కొత్త అర్ ఓ బి నిర్మిస్తారు. గనీపోతూ రాజు ఆలయం వరకు ఫ్లై ఓవర్ వుంటుంది.దీనికి గాను సుమారు 7 ఎకరాలు భూమి అవసరం అవుతుంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తుంది. జెడ్ మేడ పాడు వద్ద రైల్వే ట్రాక్ వద్దే అర్ఓబి నిర్మిస్తారు. అక్కడ కొన్ని ఇళ్లు తొలగించ వలసి వస్తుందనీ అధికారులు చెబుతున్నారు. కోనసీమ జిల్లా కు కేటాయించిన రెండు ఇక్కడ నిర్మిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే తూర్పు గోదావరి లోని కాపవరం , కడియం లో ఈ బృందం పర్యటించింది. హైదర్ బాద్ కు చెందిన దక్షిణ మధ్య రైల్వే జె ఈ లు సుందర్ సెన్, షాజన్, త్రినాధ్, కేశ వరం సర్పంచ్ పెద పాటి సత్యనారాయణ, జెడ్ మేడ పాడు సర్పంచ్ కంచర్ల చంద్ర శేఖర్, డీపీ ఎల్ ఓ ఐదం రాజు, రెవెన్యూ సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### విలేకరులను కించపరిచిన వెదిరేశ్వరం గ్రామానికి చెందిన

## వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు




**కొత్తపేట, రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల మండల కేంద్రం రావులపాలెం గ్రామంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్‌పై కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా చొరబడి వైద్యులను, సిబ్బందిని గాయపరచడమే కాకుండా హాస్పిటల్ లో పరికరాలను, ఫర్నిచర్‌లను ధ్వంసం చేసిన సంఘటనలో కేసు నమోదు అయిన సంఘటన తెలిసినదే,ఈ కేసుకు సంబంధించి సంఘటన ప్రదేశానికి వెళ్లిన కొందరు విలేకరులు డాక్టర్ వద్ద డబ్బులు అడుక్కున్నారు అంటూ వెదిరేశ్వరం గ్రామానికి చెందిన గుమ్మడి బాలకృష్ణ అనే వ్యక్తి సమాచార (వాట్సాప్) మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టడమే కాకుండా,విలేకరులను కించపరిచే విధంగా ఆరోపణలు చేయడంపై స్పందించిన విలేకరులు రావులపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## మండపం ఆలయంలో చోరీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో దొంగతనం జరిగింది. స్థానిక సచివాలయం సమీపంలోని శంఖవరం వెళ్ళే రోడ్డులోని ఆలయంలోని ధర్మహుండీలోని కొంత నగదు, ఓ గ్యాస్ బండను బుధవారం రాత్రి ఆగంతకులు దొంగిలించినట్టు సమాచారం. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై అన్నవరం పోలీస్ స్టేషన్ అడిషనల్ ఎస్సై ఎల్.ప్రసాద్ ఆలయాన్ని గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. చోరీ ఘటనపై స్థానికులను ఆరా తీసారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దొంగలను పట్టుకోవాలని అడిషనల్ ఎస్సై. ఎల్.ప్రసాద్ ను భక్తులు కోరారు.

## సి.ఎం.రిలీఫ్ ఫండ్‌కు రూ.40 వేల కుమ్మర్ల విరాళం

### - దాలిపర్తి వేమన



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన వరదల నష్టాన్ని అంచనా వేయడం చాలా లా కష్టంతో కూడుకున్న పని, అదే విధంగా నష్టపోయిన బాదితులు పూర్వస్థితికి రావడం చాలా కష్టం. ఇటువంటి పరిస్థితులలో ధనవంతులు– పేదవారు అనే భేదం లేకుండా, తమకు తోచిన విధంగా, తమ శక్తి మేరకు "రాష్ట్ర సీఎం సహాయ నిధికి "విరాళాలు అందించుట ద్వారా బాధితులను పూర్తిగా కాకపోయినా కొంత మెరకైనా వారిని ఆదుకొనుటకు సహాయ పడుతుంది అని సదుద్దేశంతో "కుమ్మర శాలివాహన సంఘం "రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ దాలిపర్తి వేమన 40,000/– రూపాయలను సమీకరించి "రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ద్వారా", "ముఖ్యమంత్రి సహాయ నిధికి" అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో దాలిపర్తి వేమన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోని బాధితులలో మన కుమ్మర శాలివాహన సామాజిక వర్గం వారు కూడా ఉంటారు కనుక రాష్ట్రంలోని కుమ్మర సామాజిక వర్గం వారుతమకు తోచిన విధంగా వరద బాధితులకు సహాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగుమిల్లి సత్యనారాయణ, ఏడిద శ్రీనివాస్, పేరూరి గంగాధరం,మండ నాగేశ్వరరావు, పెద్దిరాజు తదితరుల పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఉన్న వరద ప్రాంతాల్లో ఏఎస్పీ పర్యటన



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా చట్టిలోని జాతీయ రహదారి 30ని సందర్శించారు. లారీడ్రైవర్లకు వరద తగ్గకుండా లారీలతో వెళ్ళావోద్దని సూచించారు. ప్రమాదభరితంగా ఉన్న వరద నీటిలో లారీ డ్రైవర్లను దాటవద్దని సూచించారు. ఈ పర్యటనలో చింతూరు సీఐ దుర్గా ప్రసాద్, ఎస్సై శ్రీనివాస్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు

## భవన పరిశీలన చేసిన బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలన లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు రాజానగరం హైస్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించమని శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని, అన్ని వసలతలతో కూడిన భవనం సమకూరితే ఈ విద్య సంవత్సరం నుండే తరగతులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రయూనివర్సిటీ రీజియన్ ఆర్జెడి జె సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ టి జగదీష్, నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, ఎంపీడీవో, తాసిల్దార్, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్‌లో రాజమండ్రిలో పర్యటించడం గర్వకారణం..

### - కరపత్రం ఆవిష్కరించిన ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజమండ్రి విచ్చేసి 80 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఈనెల 28వ తేదీన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు వెల్లడించారు. ఈ మేరకు స్థానిక గోకవరం బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకుడు కోరుకొండ చిరంజీవి ఆధ్వర్యంలో గురువారం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోరుకొండ చిరంజీవితో పాటు తాళ్లూరి బాబూ రాజేంద్ర ప్రసాద్, కప్పల వెలుగుకుమారి మాట్లాడుతూ 1944వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బ్రిటీష్ కౌన్సిల్ మెంబర్ (కార్మిక శాఖ) హొదాలో రాజమండ్రిలో పర్యటించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆనాటి మున్సిపల్ కౌన్సిల్ పౌర సన్మానం చేసిందని గుర్తు చేసారు. ఆ తరువాత ఆనాటి లాయర్స్ కాస్మోక్లబ్‌లో సన్మానించారని తెలిపారు. తొలి దళిత కవి కుసుమ ధర్మన్న, జాల రంగస్వామి, ఈలి వాడపల్లి తదితరులు అంబేద్కర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చారన్నారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఆయన నడయాడిన గోకవరం బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద 28వ తేదీన పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇదే సమయంలో పవిత్ర గోదావరి నది తీరాన రాజమండ్రి కోటిలింగాల పేటలో 5 సంవత్సరాలు నివసించిన కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు గుర్రం జాషువాల 129వ జయంతి వేడుకలు కూడా నిర్వహించడానికి నిర్ణయించామని పేర్కొన్నారు. శనివారం ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. దీనికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు నీలాపు వెంకటేశ్వరరావు, ముత్యాల పెదబాబు, ధారా యేసురత్నం, తురకల నిర్మల, మర్రి దుర్గా శ్రీనివాస్, బొర్రా చిన్ని, తాళ్లూరి విజయకుమార్, మోతా నాగలక్ష్మి, అజ్జరపు రమేష్, బంగారు తాతారావు, ఉసురుమర్తి రామారావు, మొర్త రాజేష్, బాబూరావు, దువ్వాడ రాజా, సాలా సత్యనారాయణ, బీరా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### రక్షణగా సహాయం అందిస్తూనే, మరో పక్క బుడమేరు

## గండ్లను పూడ్చడం చంద్రబాబుకే సాధ్యం

### టీడీపీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అబద్దాలతో ప్రజలను మభ్య పెట్టడమే జగన్ మోహన్ రెడ్డికి తెలుసు ముఖ్యమంత్రి అంటే చంద్రబాబులా ఉండాల న్న ప్రజలు వాంఛ, ఆకాంక్ష. టీడీపీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు పరిపాలన చేతకాదు. వరద సహాయక చర్యలు చేపట్టడం తెలియదు. ప్రజలను మభ్య పెట్టడం మాత్రమే జగన్మోహన్‌రెడ్డికి తెలిసిన విద్య పాలనే కాదు సమస్యను పరిష్కరించడం చంద్రబాబుకు తెలిసిన విద్య విజయవాడలో యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ చక్క బెట్టి 10 రోజుల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్ళారు.

ప్రజలు వరదతో బయపడుతున్నారని,భాధిత ప్రజలు ప్రాణాలకు నా ప్రాణం అండగా వేస్తానని,స్వయంగా వరద ప్రాంతాల్లోకి పోయి విషయం తెలుసుకుని వారికి రక్షణగా సహాయం అందిస్తూనే,మరో పక్క బుడమేరు గండ్లను పూడ్చడం చంద్రబాబుకే సాధ్యం.ప్రతి ఒక్కరికి అత్యవసర సర్వీసులు అందుబాటులోకి తెచ్చి గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులుకు మందులు అందించారు. వరదలో చిక్కుకున్న భాదితులకు కోటి ఆహార ప్యాకెట్లు, 90 లక్షలు వాటర్ బాటిల్లు, 25 లక్షల పాలపాకెట్లు ప్రభుత్వం అందించింది. ఎలక్ట్రానిక్స్ పరికరాలు, పాడై పోయిన మిక్సీ, కుక్కర్, ఫ్యాన్, కూలర్, వాషింగ్ మిషన్, ఏ సి ఫ్రిడ్జ్, టీవీ,గ్యాస్ పొయ్యి వాటిని వీలైనంతగా స్ప్రేర్ పార్ట్స్ తో సహా వీలైనంత త్వరగా ఉచితంగా రిపేరు చేసేవిధంగా తయారీ కంపెనీలతో ముఖ్యమంత్రి మాట్లాడారు.ముఖ్యమంత్రి విజయవాడలో ఉండడం మూలంగా ప్రభుత్వ యంత్రాంగం కార్మికులు దగ్గరనుండి ఐఏఎస్ వరకు, మంత్రులు, ఏం ఎల్ ఏ లు ఎం పి లు వచ్చి పనిచేశారు.జగన్ మోహన్ రెడ్డి బాధితులకు అండగా ఉండడం మరచి నేరగాళ్ళను ఓదారుస్తున్నారు. ప్రభుత్వంపై అపరిపక్వంగా ఆరోపణలు చేస్తున్నారు అని ఆయన తెలియపరిచారు.

### ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్

## మోడెం వంశీ దేశ ఖ్యాతిని చాటాలి

- మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆకాంక్ష
- క్రీడాకారుడు మోడెం వంశీ , భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులకు అభినందన



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా దేశాల క్రీడాకారులతో తలపడి భారతదేశానికి బంగారు పతకం సాధించారు. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను గురువారం మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ అభినందించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిరుపేద క్రీడాకారుడు వంశీకి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఎంపీ బలరాం నాయక్ తెలిపినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి , జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) , మోడెం వంశీ (ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారామ్ ఏచూరికి ఘన నివాళి




**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి)స్ట్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్‌ఏచూరి నేటి మధ్యాహ్నం అనారోగ్యంతో ఢిల్లీలో వైద్యం పొందు మరణించడం జరిగింది ఆయన మరణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు సఖిలే సూర్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించడం మా పార్టీకి తీవ్రమైనటువంటి లోటుగా భావిస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా 1991 రష్యా లో వామపక్ష కూటమి కూలిపోయిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఇక పని చేయలేము అని బోర్డులు తిప్పేస్తున్నటువంటి నేపథ్యంలో భారతదేశంలో ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని దేశాల్లో కమ్యూనిస్టు పార్టీల్ని ఏకం చేసి మార్క్సిజం అజేయమని సోషలిజం అజేయమని దీనికి మరణం లేదని ధైర్యం చెప్పినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి సీతారాం ఏచూరి అని ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడుతున్న నేపథ్యంలో ఇటువంటి సిద్ధాంతం పైన అవగాహన ఉన్నటువంటి నాయకుడు చనిపోవడం మా పార్టీకి చాలా తీరని లోటుగా భావిస్తున్నామని ఆయన మరణానికి సిపిఎం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కమిటీ ఘనమైనటువంటి నివాళి అర్పిస్తూ ఆయన ఆశయాలను తీసుకెళ్తూ సమసమాజ నిర్మాణం కోసం మార్క్సిస్టు భావజాలాన్ని పెంపొందించడమే ఆయనకు నిజమైనటువంటిఘనమైనటువంటి నివాళులర్పించడం అని ఈ సందర్భంగా వారు అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ ఎన్ బలరాం టి నాగ వరలక్ష్మి జిల్లా నాయకులు బి వెంకటరావు పొలమూరు శ్రీనివాస్ పర్వతాలు తదితరులు నివాళులర్పించడం జరిగింది

## అగ్నిప్రమాద బాధితురాలికి ఆదిరెడ్డి వితరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రమాదవశాత్తూ సంభవించిన అన్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సహకారం అందించారు. స్థానిక 44వ డివిజన్ మల్లికార్జునగర్లోని వైఎంసీఏ హాలు వెనుక టేకు మహాలక్ష్మి అనే మహిళకు చెందిన ఇల్లు ప్రమాద వశాత్తూ అగ్నికి ఆహుతైంది. స్థానిక టీడీపీ నాయకులు వంజరపు శంకర్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున సహకారం అందించారు. 26 కిలోల బియ్యం బస్తా, వంట గిన్నెలు, కూరగాలు, దుప్పటి తదితర వస్తువులను మహాలక్ష్మికి అందచేశారు. అలాగే వంజరపు శంకర్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచనల మేరకు రూ. 5000 వేలు ఆర్థిక సహాయాన్ని మహాలక్ష్మికి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే విషయంలో తామెప్పుడూ ముందుంటామన్నారు. తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడుతూనే ఉంటామన్నారు. అగ్ని ప్రమాద బాధితురాలు మహాలక్ష్మిని ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## వరద బాధితుల సమస్యలు పరిష్కారానికి
# రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన చేపట్టాలి



**సిపిఎం జిల్లా కార్యదర్శి, బొప్పెన కిరణ్**

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** గత 10 రోజులుగా సంభవించిన గోదావరి,శబరి, వరదలతో చింతూరు డివిజన్లో 4 మండలాలు పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతం అంతా రైతులు, సామాన్య ప్రజానీకం సర్వం కోల్పోయారని వరదలతో నష్టపోయిన ప్రాంతాన్ని మంత్రుల బృందం సమస్యలు తెలుసుకునేందుకు పర్యటన చేపట్టి ఈ ప్రాంత నష్టపోయిన ప్రజానీకానికి సహాయం అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం నాడు చింతూరు పార్టీ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొపెన, కిరణ్ మాట్లాడుతూ చింతూరు డివిజన్ పరిధిలో పోలవరం ప్రాజెక్టు ప్రాజెక్టు ముంపు ప్రాంతమంతా గోదావరి శబరి ముంపుతో ఈ ఏడాది ప్రజానీకం తీవ్ర నష్టం జరిగిందని సెప్టెంబర్ లో వరదలు రావడం రైతాంగం సాగును చేసి పంట పైరు దశలో ఉందని ముంపుతో సాగు చేసిన పంట అంతా నష్టం జరిగిందని , వరికి తక్షణ సహాయం 10000, పత్తి, మిర్చి, పత్తి మిర్చి సాగు రైతులకు 30 వేల రూపాయలు, నష్టపరిహారం అందించాలని పంపుకు గురైనటువంటి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు అందించాలని ఇల్లు కూలిపోయిన వారికి ఇల్లు నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు అందించాలని ఈ ప్రాంతంలో తక్షణం రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన చేపట్టాలని నష్టపోయిన ఈ ప్రాంత ప్రజానీకం సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఈ ప్రాంత ప్రజానీకానికి భరోసా ఇవ్వాలని ఆయన కోరారు అంతేకాకుండా రైతులకు సాగుకు ఆరుతడి పంటలైన నువ్వులు, మినుములు, పెసర్లు ఉచితంగా విత్తనాలు ఎరువులు ఉచితం అందించాలని డిమాండ్ చేశారు, ముంపు ప్రాంతా గ్రామాల్లో ఆరోగ్య ,పారిశుద్ధ్య పనులను చేపట్టి ప్రజానీకానికి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు, ఈ ప్రాంతమంతా పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతంగా ఉందని ఈ ప్రాంత ప్రజానీకానికి ప్రతి ఏడాది పునరావాసం పరిహారం గ్రామసభలు నిర్వహణ తప్ప ఆచరణ ఎక్కడా కనిపించడం లేదని నిర్వాసితులకు పరిహారం ఇచ్చి పునరావాస ప్రదేశానికి తరలిస్తే ఈ ప్రాంత ప్రజానీకానికి ఇబ్బందులు తగ్గుతాయని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితుల సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం,చింతూరు మండల కార్యదర్శి, సీసం సురేష్. జిల్లా నాయకులు పల్లపు వెంకట్, సిరిమల్లె రెడ్డి, మొత్తం రాజయ్య, మడకం నందా, మొత్తం కిట్టయ్య కౌసల్య,రామయ్య తదితరులు పాల్గొన్నారు,

## రాజమహేంద్రవరం
# పార్లమెంటరీ అభివృద్ధికి దగ్గుపాటి విశేష కృషి



**- ఏపీఆర్ చౌదరి**
**- అన్ని వర్గాల అభివృద్ధి భాజపా లక్ష్యం**

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభివృద్ధికి రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఎనలేని కృషి చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏపీ ఆర్ చౌదరి అన్నారు. గురువారం కోరుకొండ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ పార్లమెంట్ సభ్యురాలికి అధిక మెజార్టీ ఇచ్చిన ప్రజలకు మరోమారు కృతజ్ఞతలు తెలియజేస్తూ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభివృద్ధికి దగ్గుపాటి ఢిల్లీలో వివిధ జాతీయ నాయకులను కలిసి అధిక నిధులను రాబడుతున్నారన్నారు. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ ఆధునికరణలో చిన్నపాటి మార్పులు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం 250 కోట్లతో పనులను వేగవంతం చేస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం పేపర్ మిల్ యాజమాన్యానికి కార్మికులకు మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. టొబాకో, ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమార్గాలు అన్వేషిస్తున్నారన్నారు. ఎన్డీఏ హయాంలోని రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ విస్తరణ, రాజమహేంద్రవరం నుండి విజయనగరం వరకు నేషనల్ హైవే రోడ్డు ఎన్ హెచ్- 216 అభివృద్ధి పనులు త్వరలో పూర్తికనున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక నిధులను మంజూరు చేయనుందన్నారు. దీంతో ఈ ప్రాంతమంతా పారిశ్రామిక,వాణిజ్య వ్యవసాయపరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. బిజెపి సభ్యత్వ నమోదులో దగ్గుపాటి తమిళనాడు కేరళ పాండిచ్చేరి వాటి రాష్ట్రాలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి క్షేత్రస్థాయిలో మరింత బలపడిందని, బిజెపి సభ్యత్వ అభియాన్ కు అన్నివర్గాల ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందన్నారు. దగ్గుపాటి ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఆమె పై ఎన్టీవీలో దగ్గుపాటి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదంటూ కథనాలు రావడం దురదృష్టకరమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లాఅధ్యక్షురాలు మద్దిపాటి రజిని, పచారి నరసింహమూర్తి, తగరంపూడి గణపతి, పెనకటి రాంబాబు, దేవి కన్నారావు, బత్తుల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వంటిపల్లి పాపారావు ఏకగ్రీవంగా ఎన్నిక

**కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వంటిపల్లి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట సెప్టెంబర్ ఆలమూరు సెప్టెంబర్ 12. విశ్వం వాయిస్ న్యూస్.కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా ఆలమూరుకు చెందిన మురళీకృష్ణ రైస్ మిల్స్ అధినేత వంటిపల్లి పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఈ రోజు ఆలమూరులో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,అధ్యక్షునిగా వంటిపల్లి పాపారావు, కార్యదర్శిగా సత్తి బామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాయుడు సుభాకర్, సయ్యపరాజు బంగారు రాజు,కోశాధికారిగా వెత్సా సూర్య కోటి ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఉండమట్ల పరమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలమూరు సమీపంలోని కొత్తూరు సెంటర్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 3 గంటలకు నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వరద బాధితుల సహాయార్థం సీతానగరం మండలం
# బ్రాహ్మణ సంఘం రూ. 65,000/- విరాళం

**రాజానగరం ఎమ్మెల్యే బత్తులకు అందజేత**



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపు మేరకు కృష్ణాజిల్లా విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీతానగరం మండలం బ్రాహ్మణ సంఘం సీఎం సహాయనిధికి రూ.65,000/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు అందజేసారు.ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చింతలూరు రంగారావు, ఆరాధ్యుల నరేంద్ర, మండ సోముబాబు, కొత్తూరు సూర్యనారాయణ, హనుమంతు వర్జుల శేషగిరి శర్మ, సన్నిధిరాజుల రామకృష్ణ, తోలేటి సుబ్బారావు, కొత్తూరు వెంకటరమణ, ములగాల రామకృష్ణ , ఇతర ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో
# ఉచిత మెడికల్ క్యాంపు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :**ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యాధికారి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీళ్లు వేడి చేసుకుని త్రాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్.రాజు, ఎంఎల్ హెచ్పి రత్నకుమారి, ఏఎన్ఎం పద్మ జ్యోతి, ఆశాలు ఎస్. వెంకటలక్ష్మి, మేరీ కుమారి, జి. వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా పెట్టా అంబేద్కర్ నాలుగో వర్ధంతి వేడుకలు



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం డాబా గార్డెన్స్ లో ప్రముఖ న్యాయవాది పెట్టా అంబేద్కర్ నాలుగో వర్ధంతి కార్యక్రమం ఆయన శిష్యులు గోసంగి బంగారాజు దొండపాటి రాజారావు రొక్కాల శ్రీనివాసరావు కుసుమ శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు, ఇసుక పూడి 2024సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలు లో అత్యధిక మార్కులు సాధించిన నామడి సూర్య తేజ కు పెట్టా అంబేద్కర్ మెమోరియల్ అవార్డు మెమెంటో మరియు నగదు డైరెక్ట్ ఆఫ్ ప్రాసీక్యూషన్ ఐన్ మల్లేశ్వరరావు గారు చేతుల మీద గా అందజేశారు అందజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ మాట్లాడుతూ పెట్టా అంబేద్కర్ న్యాయవాది వృత్తికి ఎంత నిబద్ధతో పనిచేశారు అలాగే మాల మహానాడు పివి రావు గారి ఉద్యమంలో కూడా అంతే నిబద్ధతతో పనిచేశారని ఆయన లేని లోటును ఎవరు తీర్చలేని అన్నారు. ఐ ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ మేము కలిసి చదువుకున్నాము ఒకే న్యాయవృత్తిలో పనిచేశామని జాతి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,మట్టా వెంకటరావు , దడాలా రామకృష్ణ, బడుగు భాస్కర్ జోగేష్, మాజీ ఎంపీడీవో ఉషా కిరణ్ ,నాతి శ్రీనివాస రావు జల్లి శ్రీనివాసరావు గుటం సాయి, మాకే సిద్దు, బూల విజయ్ గెద్దాడ బుద్ధరాజు బొంతు రమణ పరమట నాని, డేవిడ్ అంబేద్కర్ ఇసుక పూడి పెట్ట అంబేద్కర్ యూత్ మరియు పెద్దలు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

**- నిరుపేద సూరిబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలోని కృష్ణవరం పంచాయతీ గొందిరాజుపేట గ్రామానికి చెందిన కౌలూరి సూరిబాబు ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. ఈ క్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దానే రాజు నిరుపేద అయిన సూరిబాబు కుటుంబ పరిస్థితి గురించి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ కు తెలియజేసి తన వంతు సహకారం అందించాలని కోరగా , వెంటనే స్పందించిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సహృదయంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తన వంతు సహాయంగా ట్రస్ట్ సభ్యుల ద్వారా రూ.5 వేలు ఆర్థిక సహాయం సూరిబాబు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారు. కష్టాల్లో ఉన్నవారికి తనవంతు సహకారం అందించడం తనకు అత్యంత సంతృప్తి ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తోటి వారి పట్ల సేవాగుణం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెకెసిటీ సభ్యులు కణితి మధు , కృష్ణవరం గ్రామస్తులు పాయం.మాధవరావు , చిచ్చడి బాలరాజు , సున్నం హరీష్ , చిచ్చడి మల్లికార్జున , పద్దం కామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు భద్రాచలం
# పట్టణ అధ్యక్షుడిగా దేగల శివ నియామకం

**- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజు**
**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాలు, నాయకులు**



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాలమహానాడు భద్రాచలం పట్టణ అధ్యక్షుడిగా దేగల శివను నియమించినట్లుగా మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోని అయ్యప్ప కాలనీలో నాయకులు దేగల వంశీ అధ్యక్షతన గురువారం జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం దేగల శివను పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. దాంతో ప్రజాసంఘాలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన దేగల శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని దళితుల సమస్యల పట్ల పోరాడుతూ మాలల సంక్షేమం కోసం పని చేస్తూ మాల మహానాడు అభివృద్ధి కోసం పాటు పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షులు దేగల పద్మారావు , పతకమూడి లక్ష్మణ్ రావు , కుసిని సాత్విక్ , తునికి సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి రూ.5 లక్షలు విరాళం

**విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చిన డాక్టర్ కాద వెంకటరమణ**




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ డాక్టర్ కాద వెంకటరమణ మేనేజింగ్ డైరెక్టర్ సత్య స్కాన్స్ & డయాగ్నస్టిక్స్ కాకినాడ ఆధ్వర్యంలో అమరావతి సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి 5 లక్షల రూపాయలు చెక్కును కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్,మెట్ల రమణబాబు,అక్కల రిశ్వంత్ రాయ్, గంధం పల్లవ రాజు, దంగెటి గౌరీ శంకర్, విత్తనాల వెంకట రమణ, కాకర్లపూడి కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో
# జోరుగా పాల్గొన్న బత్తుల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ, రాజానగరం మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జోరుగా పాల్గొని నియోజకవర్గానికి అన్ని విధాల విఘ్నాలు తొలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కనుపూరు గాదరాడ తదితర గ్రామాల్లో వినాయక మండపాలను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనుపూరు గ్రామంలో పలువురు జన సైనికులు వీర మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం వెంకటలక్ష్మికి పూలమాల వేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. ఏ విధంగా గాదరాడలో నిర్వహించిన అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు వడ్డన చేశారు. రాజానగరం మండలం కానవరంలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గానికి అన్ని విఘ్నాలు తొలగాలని, ఎన్డీఏ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని విఘ్నరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ సెంటర్‌ను
# స్టోర్ రూమ్‌గా మార్చేసిన సర్పంచ్ తిక్కిరెడ్డి





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విలేజ్ హెల్త్ సెంటర్ ను స్టోర్ రూమ్ గా మార్చేసిన ఘటన అల్లవరం మండలంలో చోటు చేసుకుంది. పూర్తి వివరలలోకి వెళ్తే ఎంట్రుకోన గ్రామ సచివాలయానికి ఆనుకుని ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌లో సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్‌కి సంబంధించి కొబ్బరికాయలు, సిమెంట్ బస్టాలు, సెంట్రింగ్ కలప దర్శనం ఇస్తున్నాయి. ప్రజలకు ఉపయోగపడే హెల్త్ క్లినిక్ సెంటర్‌ను స్టోర్ రూమ్‌గా వినియోగించుకోవడాన్ని మాజీ సర్పంచ్ తోలేటి దొరయ్యనాయుడు (నానాజీ) సర్పంచ్ తీరుపై మండి పడుతున్నాడు. ప్రజలకు సేవ చేయడానికి సర్పంచ్‌గా వచ్చి తన సొంత అవసరాలకి ప్రభుత్వ భవనాలను ఉపయోగించుకోవడం సరికాదని తక్షణమే అధికారులు స్పందించి స్టోర్ రూమ్‌గా వాడుతున్న హెల్త్ సెంటర్ లో ఉన్న కొబ్బరి, సిమెంట్, కలప ను తొలగించాలని లేని యడల గ్రామ ప్రజలతో ఆందోళన చెప్పడతానని నానాజీ హెచ్చరించారు. అధికారులు సైతం సర్పంచ్ కు వత్తాసు పలకడం సారికాదని బాధ్యతాయుతంగా పంచాయతీ, సచివాలయం ఉద్యోగులు విధులు నిర్వహించాలని కోరారు. బుధవారం సర్పంచ్ ఇంట్లో ఒక వ్యక్తి రజస్వల వేడుక గ్రామ సచివాలయం భవనంలో నిర్వహించి విందు ఏర్పాటు చేసారని చాలా విడ్డురంగా ఉందని అన్నారు. గ్రామ సచివాలయం ప్రజలకు సేవలు అందించడానికి తప్ప ఫంక్షన్ లు నిర్వహించడానికి కాదని, సర్పంచ్ ఫంక్షన్ హాల్ గా సచివాలయాన్ని మార్చేసారని నానాజీ ఎద్దేవా చేసారు.

# బెదిరింపు ధోరణి మానుకోకపోతే ఒక్క సీటు కూడా రాదు

- జగన్ తీరుపై మండిపడ్డ గన్ని కృష్ణ
- మేయర్‌గా పోటీకి సిద్ధమని ప్రకటన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికలలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పినా తీరు మార్చుకోని జగన్మోహనరెడ్డి బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరికాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు.తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోమ్ నగరం తగలబడు తుంటే చక్రవర్తి పిడేల్ వాయించినట్టు వరదలతో ప్రజలు అల్లాడుతుంటే బెంగుళూరు ప్యాలెస్ లో ఉండి అప్పుడప్పుడు ఇక్కడికి వస్తూ ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలపై బురద జల్లుతున్న జగన్మోహనరెడ్డిని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని అన్నారు. విజయవాడ వరదల కారణంగా 60 మంది చనిపో యారని చెప్పిన జగన్ వారి పేర్లు చెప్పగలరా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి దేవాలయం లాంటి పార్టీ కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన మాజీ ఎంపీ నందిగాం సురేష్ జైలులో ఉంటే ఆయన్ని పరామర్శించడానికి వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి అక్కడ చేసిన వ్యాఖ్యలు విచిత్రంగా ఉన్నాయన్నారు. కడుపు మండి తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరికి ధర్నా కోసం వెళ్లి దాడి చేశారని జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. మూడేళ్ల క్రితం అమరావతి పర్యటనకు వెళుతున్న చంద్రబాబుపై రాళ్లు రువ్వగా ఆ సమయంలో రాష్ట్ర డిజిపి కూడా ఇదేవిధంగా కడుపు మండినవాళ్లు రాళ్లు విసిరి ఉండవచ్చని వ్యాఖ్యలు చేశారని గన్ని కృష్ణ గుర్తు చేశారు. పార్టీ కార్యాలయాలపై దాడులు, ఎన్నికల్లో



ఈవీఎంలను బద్దలు కొట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నాయకులను పెంచి పోషించిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని గన్ని కృష్ణ అన్నారు. సొంత బాబాయిని గొడ్డలి వేటుతో చంపించారన్న పాపాన్ని మూటగట్టుకున్న జగన్మోహన్ రెడ్డికి కుట్రలు చేయడంలో సిద్ధహస్తుడన్నారు. నాటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి కేసులో అప్పటి ప్రభుత్వం ఎలాంటి విచారణ కూడా జరపలేదని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిపై విచారణ జరిపి దోషులను అరెస్టు చేస్తుందని అన్నారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే మాజీ ముఖ్యమంత్రిగా కాకుండా కరుడు గట్టిన ఫ్యాక్షనిస్టులా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు జగన్మోహనరెడ్డి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బట్టి ప్రజల మధ్యలో ఉండకుండా తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటూ వచ్చే ఒకసారైనా పరదాల చాటున బయటకు వచ్చేవారని అన్నారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు కష్టం వచ్చిందంటే పది రోజులపాటు ఇంటికి వెళ్లకుండా వాళ్లకు సహాయ కార్యక్రమాలు చేపడుతూ అధికారులను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రజలందరూ పార్టీలకతీతంగా నీరాజనాలు పలుకుతుంటే అవి జీర్ణించుకోలేని జగన్ రకరకాలుగా బురదజల్లే కార్యక్రమాలకు తెరలేపారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇదే వైఖరితో ముందుకు వెళితే రాబోయే ఎన్నికల్లో ఒక సీటు కూడా రాకుండా పార్టీ భూస్థాపన జరుగుతుందని మండిపడ్డారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తాను మేయర్‌గా పోటీ చేస్తున్నట్లు గన్ని కృష్ణ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉన్న తాను ఇక నామినేటెడ్ పోస్టుల జోలికి వెళ్ళనని, ప్రజల నుంచి పోటీ చేసి పదవిలోకి రావాలని నిశ్చయించుకున్నట్లు ప్రకటించారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో తాను పోటీ చేయడానికి పార్టీ నాయకులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని, ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ కోసం శ్రమిస్తున్న తనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కొన్ని సమీకరణాలవల్ల రాలేకపోయినప్పటికీ తాను బాధపడలేదని,పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ విజయానికి, బలోపేతానికి పని చేశానన్నారు. అయితే కొన్ని సాంకేతిక పరమైన విషయాల్లో క్లారిటీ వచ్చిన తర్వాత స్పష్టంగా ప్రకటన చేస్తానని పేర్కొన్నారు. మేయర్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో కన్నా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని తాను కోరుతున్నానన్నారు. గతంలో 2002లో జరిగిన నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల విధానం అమలు చేశారని, ఇప్పుడు కూడా ఆ విధంగానే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని తాను కొరతానని తెలియపరిచారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల వెంకటరాజు, ఆర్ సుబ్బారావు, వానపల్లి శ్రీనివాసరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్‌మెంట్లో ఎలక్ట్రికల్ వైర్ దొంగలు అరెస్ట్



- 240 కేజీలు రాగి వైర్ స్వాధీనం
- కొత్తగా అపార్ట్‌మెంట్‌లు కట్టే బిల్డర్స్ బిల్డింగ్‌ల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- మీ ప్రదేశాల్లో అనుమానస్పద వ్యక్తులు తిరిగిన 100,112 పోలీస్ హెల్ప్ లైన్ కి కాల్ చేయండి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం సాయంత్రం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వి. దుర్గారావు, సి సి ఎస్ సి.ఐ రాంబాబు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా దుర్గారావు,రాంబాబు మాట్లాడుతూ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ మరియు సౌత్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఎస్. భవ్య కిశోర్ ఆదేశాల ప్రకారం రాజమహేంద్రవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో కొత్తగా నిర్మాణం లో ఉన్న అపార్ట్ మెంట్ల వద్ద కొత్తగా చేసిన ఎలక్ట్రికల్ వైర్ దొంగిలించే, దొంగతనాలపై రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వి. దుర్గా రావు ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ పి.సీ 621 కే ప్రదీప్ కుమార్ మరియు పి.సి 1439 ఎస్ వీరబాబు లచే ప్రత్యేక నిఘా పెట్టగా గురువారం మద్యాహ్నం 3.00 గం.కు రాజమహేంద్రవరం - అవ రోడ్ లో గల కార్ మేమో షెడ్ వద్ద పట్టుకున్నారు. ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేసిన 1) మణికంఠ రాజు తండ్రి శ్రీను(లేట్),వయసు 20 సం.లు,కులం/కాపు, అంబేద్కర్ విగ్రహం మొదటి వీధి, కోటిలింగాల పేట రాజమహేంద్రవరం, 2) కుక్కల చిన్ని తండ్రి సోమరాజు (లేట్),వయసు 26సం.లు,కులం ఎస్సీ మాదిగ, బ్లాక్ నెంబర్ 27, ఎస్ ఎఫ్ 4, వాంబే కాలనీ, ఆవ రోడ్డు రాజమహేంద్రవరం 3) కుసుమ శశాంత్ అలియాస్ మున్న తండ్రి నాగార్జున విద్యాసాగర్,వయసు 18 సం.లు,కులం ఎస్సీ మాల, 13-9-3, కోటిలింగాల పేట, మోతా వెంకన్న వీధి రాజమహేంద్రవరం. లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 159/2024 యు/ఎస్ 303(2)బి ఎన్ ఎస్ (379 ఐ పి సి) 240 కేజీలు తెలియచేసారు. అంతే కాకుండా వీరితో పాటుగా దొంగతనానికి పాల్పడిన 1. షేక్ కరీం తండ్రి యాసిస్ 23 సం.లు,కులం/ ముస్లిం, బ్లాక్ నెంబర్ 2ఎఫ్ ,5 వాంబే గృహాలు, పేపర్ మిల్ ఎదురుగా, రాజమహేంద్రవరం,2.సారిక రోహిత్ తండ్రి రమణ (లేట్),వయసు/ 20 సం.లు,కులం/రజక, కోటిలింగాల పేట, రెండవ వీధి రాజమహేంద్రవరం. 3. బొల్లం కల శ్రీనివాస్,తండ్రి కృష్ణ,వయసు/22 సం.లు,కులం శెట్టిబలిజ, బి నంబర్.30, ఎఫ్.ఎఫ్-6, వాంటే గృహాలు, పేపర్ మిల్ ఎదురుగా, రాజమహేంద్రవరం., 4) గుంజే వెంకటేష్ తండ్రి దానయ్య,వయసు 22 సం.లు, కులం/వడ్డీలు, వడ్డిలపేట,సమీప పేపర్ మిల్, అర్ అండ్ బి కాలనీ, రాజమహేంద్రవరం లు ఇప్పటికే గంజాయి కేసులో అరెస్ట్ అయ్యి జైలు లో ఉన్నట్లు, కోటిలింగాల పేట కు చెందిన మోత శ్రీరామ్ అలియాస్ బబ్లూ పరారిలో ఉన్నట్లు తెలియ చేసారు. ఈ కేసుతో పాటుగా రాజమహేంద్రవరం 2వ పట్టణ మరియు ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్ లకు అపార్ట్ మెంట్ కు సంబంధించి 20 కేజీల రాగి వైర్ ను సిజ్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వీ దుర్గా రావు,హెచ్ సీ 2296 ఎస్ రాజ శేఖర్, క్రైమ్ పి సి 521 %ఖ%.ప్రదీప్ కుమార్, క్రైమ్ పి సి 1439 ఎస్ వీరబాబు,పీ సి 1231 షేక్ .కరీం బాష లను అభినందిస్తూ, కొత్తగా అపార్ట్ మెంట్ లు కట్టే బిల్డర్స్ బిల్డింగ్ ల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొంటూ, వాచ్ మెన్ లను నియమించుకొని భద్రత చేసుకోవలసిందిగా పాత్రికేయుల సమావేశం ద్వారా తెలియపరుస్తున్నామని,ఎవరేనా జన సంచారం లేని ప్రదేశాలలో అనుమానస్పదంగా తిరిగిన యెడల 100, 112 పోలీసు హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియపరచగలరు.

## సెప్టెంబర్ 14వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను నిర్వహించాలి

- ఎంపిడిఓ కృష్ణమోహన్





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఈనెల 17వ తేదీ ప్రధాని మోడీ జన్మ దినం నుండి మహాత్మ గాంధి జన్మదినం అక్టోబర్ 2 వరకు సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు, అన్నిచోట్ల శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, చెత్త కుప్పలు, నల్లాల చుట్టుపక్కల మొదలగు ప్రదేశాల్లో మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలని . ఈ మెగా శుభ్రత డ్రైవ్ లు చాలా యాక్టివ్ గా నిర్వహించాలని,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈలు, విస్తరణాధికారులు, సంబంధిత అధికారులు, కార్యదర్శులు ,గ్రామ స్థాయి సిబ్బంది, సచివాలయం సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ తెలిపారు. తేదీ వారీగా కార్యక్రమాలు స్వచ్ఛత హి సేవ వెబ్సైట్ లో పంచాయతీ కార్యదర్శులు లాగిన్ లో నమోదు చేసి ఆ కార్యక్రమం ఫొటోస్ , రిపోర్ట్ లు అప్లోడ్ చేయాళి అని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు ను ఆదేశించారు.

# అల్లవరంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

- ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు







**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం డి రావులపాలెం బాబానగర్‌లో ఎస్సీ గ్రామం లో గత ఎనిమిది ఏళ్ల నుండి విద్యుత్ అధికారుల కు పలు మార్లు ఫిర్యాదులు చేసిన, ప్రజా పరతినిధులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ స్తంభాలు వేయటం లేదని డి రావులపాలెం బాబా నగర్ నివాసులు ఎం స్వాతి ఎం ధనలక్ష్మి జి సత్యవతి ఈ దుర్గ ఇంజె శేషారత్నం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ఎనిమిది సంవత్స రాల నుండి ఇక్కడే ఇళ్లు నిర్మించుకుని చీకటిలోనే కాపురం ఉంటున్నామని కన్నీళ్ల తో తమ సమస్య ను తెలిపారు. బాబా నగర్ శివారు ఉంటున్న ఇళ్లకు సుమారు 250 మీటర్ల దూరం ఉన్నప్పటికీ, దూరం ఉన్నదని తమ ఇళ్ళ వద్దకు ఎలక్ట్రికల్ పోల్స్ వేసి కలెక్షన్ ఇవ్వాలని విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారు ఉంటున్న ఇళ్లకు విద్యుత్ స్తంభాలు వేయక పోవడంతో విద్యుత్ స్తంభం దగ్గరలో ఉన్న ఒక చెట్టుకు రెండు విద్యుత్ మీటర్లు బిగించి సుమారు 250 మీటర్లు సర్వీస్ వైర్ చెట్లకు కట్టుకుని ఐయిదు కుటుంబాలకు విద్యుత్ సరఫరా ఇచ్చారని రాత్రి సమయాల్లో వైర్లు తెగిపోయిన పట్టించుకునే నాధులు కరువైరని, ఈ విషయాన్ని సంబంధిత లైన్మెన్ దృష్టికి, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు గ్రామంలో విద్యుత్ స్తంభాలు వేయలేదని అధికారులు తీరుపై మండిపడుతున్నారు.బాబా నగర్ గ్రామంలో సీసీ రోడ్డు మార్గం అన్ని ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులకు ఐదు ఇళ్లకు విద్యుత్ స్తంభాలు వేయకపోవడం చాలా దారుణమని, ఎస్సీ గ్రామస్తులపై అధికారులు చూపిస్తున్న తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవగుప్తం ఎంపీటీసీ మూత్తాబత్తుల రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల దృష్టికి పలుమార్లు బాబా నగర్ గ్రామంలో ఉన్న ఐదు కుటుంబాలకు విద్యుత్ స్తంభాలు వేయండి సుమారు 250 మీటర్లు వైర్లు చెట్టుకు కట్టుకుని విద్యుత్ సరఫరా అందిస్తున్నారు వర్షాకాల సమయంలో చెట్ల నుండి ఆకులు పడితే వెంటనే తెగిపోయి రాత్రి వేళలో చీకటి అంధకారంలో ఉంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,గ్రామానికి శివారు వుంటున్న ఇళ్ళ వద్దకు విద్యుత్ స్తంభాలు వేసి సమస్యను పరిష్కరించమని ఒక ఎంపీటీసీ గా అధికారుల దృష్టికి సమస్యని తీసుకెళ్లిన నిమ్మక నీరేత్తినట్లు వ్యవహరించడం ఆచార్యానికి గురించేస్తుందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయంపై ఉన్నత అధికారులు దృష్టి సారించి గ్రామానికి బాబా నగర్ గ్రామంలో శివారు ఉంటున్న ఐదు కుటుంబాలకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మాకు న్యాయం జరగలేని పక్షం లొ మండల ఎలక్ట్రికల్ ఆఫీస్ వద్దకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవరకు కూర్చుంటామని గ్రామస్తులు తెలిపారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం నిజమైన నివాళి

- ఏచూరి సంతాప సభలో వక్తలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పీడిత జన యోధ, మేధా సీతారాం ఏచూరి అని పలువురు వక్తలు అన్నా రు. సిపిఎం అఖిలభారత ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ శ్యామల సెంటర్లోని సిపిఎం కార్యాలయం లో గురువారం జరిగింది. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో సైదాంతిక పాత్ర పోషించిన పోరాట యోధుడు అని అన్నారు. ప్రజాస్వామ్యం పైన, లౌకిక తత్వం పైన, రాజ్యాంగం పైన విస్తృత దాడి జరుగుతున్న ఈ తరుణంలో సీతారాం ఏచూరి మరణం తీరని లోటు అని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఉదయం జేఎన్‌యులో మూడుసార్లు విద్యార్థి సంఘం అధ్యక్షుని గా బాధ్యతలు నిర్వర్తించాలని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ కాలంలోనూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధానాలను వ్యతిరేకించి పోరాటాలు నడిపించిన మహా యోధుడు అని తెలిపారు. రష్యాలో ప్రతికూల పరిస్థితి ఏర్పడిన కాలంలోనూ సిపిఎం అఖిలభారత 14వ మహాసభలో సోషలిజం అజేయం అనే తీర్మానాన్ని రూపొందించి సైదాంతిక పునాదిని మరింత బలోపేతం చేశారని వివరించారు. అదేవిధంగా పాలకుల అనుసరిస్తున్న సరళీకరణ ఆర్థిక విధానాలను, వాటి వలన జరిగిన నష్టాలను తన వ్యాసాల ద్వారా ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు.2015 డిసెంబర్ 12,13,14 తేదీలలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన పార్టీ రాష్ట్ర నిర్మాణ ప్లీనంలో పాల్గొన్నారు. ఇదే సందర్భంలో సుబ్రహ్మణ్యం మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో తెలుగులో మాట్లాడి ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఏచూరి ప్రసంగాలు సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఉండేవని అన్నారు. పార్లమెంటు లోనూ, వెలుపల రాజకీయ ఉపన్యాసాలు ప్రతి పక్ష నేతల సైతం ఆసక్తిగా ఆలకించే వారిని తెలిపారు. ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటివి ఏర్పాటులో సీతారాం ఏచూరి కీలక భూమిక పోషించారని అన్నారు. ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు టీఎస్ ప్రకాష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్మరణ సభకు సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ అధ్యక్షత వహించారు. ఈ సభలో పార్టీ నాయకులు ఎస్. ఎస్ మూర్తి,కె. ఎస్. వి. రామచంద్రవరావు, ఎం. సుందర్ బాబు, తులసి,సావిత్రి,రాజ్ కుమార్, ప్యారి, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, మురళి, సావిత్రి, రాంబాబు,సీపీఐ నాయకులు వి.కొండలరావు, కె.రాంబాబు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణపై రైతులకు అవగాహన, శిక్షణ సమావేశం





**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం గురువారం జరి గింది. కోడూరుపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమలో మండల వ్యవసయాధికారి ఎన్.వి.వి సత్యనారాయణ మాట్లాడు తూ వరి పంటలో ఎలుకల నష్ట తీవ్రత తగ్గించుటకు రైతులంద రూ సామూహికంగా ఒకేసారి బ్రోమొడియోలోన్ ఎలుకల మందును ఉపయోగించలని అన్నారు. రైతులకు ఉచితంగా బ్రోమొడియోలోన్ ఎలుకల మందును పంపిణీ చేశారు. ఒక ఎకరాకు విషపు ఎరను తయారు చేయుటకు 4 గ్రాముల బ్రోమొడియోలోన్ మందు, 4గ్రాముల నూనె, మరియు 192 గ్రాముల నూకలు కలిపి విషపు ఎరను తయారు చేయాలన్నారు. ఈ విధంగా తయారు చేసిన విషపు ఎరను 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి ఎలుకల బోరియల్లో పెట్టాలి అన్నారు. రైతులందరూ సామూహికంగా ఒకే సారి ఉపయోగించి ఎలుకలను సమర్థవంతంగా నిర్మూలించి వరిలో అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎ.ఎస్ శంకర ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి జి.నాగేంద్ర, గ్రామ పంచాయితీ గుమాస్తా ఎ.వెంకన్న నాయుడు గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శ్రావణి, సాయిరామ్, ఎమ్. ప్రసాద్, రైతులు పిల్లా లక్ష్మణ్ స్వామి, కొక్కిరిమెట్టి సత్య నారాయణ, నాగ వెంకట స్వామి, వంక వెంకట రమణమూర్తి, వాసంశెట్టి వెర్రిబాబు, నెల్లి రామారావు మొదలగువారు పాల్గన్నారు.



ప్రణిత సుభాష్ కెరీర్‌లో పెద్ద సినిమాలతో హిట్స్ అందుకోకపోయినా, ఆమె తన ప్రత్యేకమైన స్టైల్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన అందంతో పాటు, అమాయకత్వమైన చూపులతో ఆమె తన పాత్రలకు అనువుగా ఉండేలా నటించింది. మీడియం రేంజ్ హీరోలకు జోడిగా మాత్రమే కాకుండా పెద్ద హీరోల సరసన సెకండ్ హీరోయిన్ గా కూడా ప్రణిత సుభాష్ నటించింది. తన పెళ్లి తరువాత సినిమాలకు కొంత దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ప్రణిత సుభాష్ చాలా యాక్టివ్ గా ఉంది. ప్రతిరోజూ కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ, తన ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది. తల్లి అయిన తర్వాత కూడా ఆమె గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదు. యూత్ ఫుల్ లుక్స్ తో ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది. ఒక విధంగా ఆమె వయసు మరింత తగ్గుతుందని కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే కుర్రాళ్ళు షాక్ అవ్వాల్సిందే. అమ్మడు

## క్యూట్ హీరోయిన్ బికినీ కిక్కు

స్విమ్మింగ్ పూల్ లో అలా సరదాగా బికినీలో దర్శనమిచ్చింది. బ్లాక్ బికినీ లో గాగుల్స్ పెట్టుకొని అమ్మడు గతంలో ఎప్పుడు లేనంత వయ్యారంగా పోజ్ ఇచ్చింది. ప్రణిత తన ఎద అందాలను హైలైట్ చేస్తూ మరింత గ్లామర్ గా కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె ఇచ్చిన పోజ్ కూడా కుర్రాళ్ళ మతి పోగొట్టేలా ఉంది. స్టైలిష్ గా మరియు గ్లామర్ గా ప్రణిత ఈ ఫోటోలలో కనిపించింది. తక్కువ మేకప్ తో అయినా కూడా, ప్రణిత తన క్లివేజ్ అందాలను హైలైట్ చేస్తూ, నెటిజన్లను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ, తన ఫాలోవర్స్ ను మరింత ఆకర్షిస్తుంది. పలు డిఫరెంట్ సినిమాలలో నటించి, తన టాలెంట్ ను ప్రదర్శించింది. ప్రస్తుతం ప్రణిత కన్నడ మరియు మలయాళంలో కొన్ని సినిమాలు చేస్తోంది. 2010లో 'బావ' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమయిన ప్రణిత, ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. తన పెళ్లి తరువాత, ప్రణిత తన పాత్రలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేస్తోంది. ఈ మధ్య కాలంలో, ప్రణిత తన గ్లామర్ తో సోషల్ మీడియాలో హీటెక్కిస్తూ, ఫ్యాన్స్ ను ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ చేస్తోంది.

## జాన్వీ అందాల మెరుపులు



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది. కమర్షియల్ హీరోయిన్‌గా నటించడంతో పాటు, లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా ఈ అమ్మడు చేసింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం టాలీవుడ్ లో ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమా ను చేస్తుంది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా రెండు పార్ట్‌ల్లో రాబోతుంది. ఆ రెండు పార్ట్‌ల్లో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తూ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. మరో వైపు రామ్ చరణ్ కి కూడా జోడీగా ఈ అమ్మడు నటించేందుకు రెడీ అవుతుంది. ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు దర్శకత్వం లో ఈ సినిమా రూపొందుతుంది. మొదటి సినిమా ఉప్పెనతో కృతి శెట్టికి స్టార్ ఇమేజ్ ను తెచ్చి పెట్టిన బుచ్చి బాబు కచ్చితంగా జాన్వీ కపూర్ ను ప్రేక్షకులు కోరుకునే విధంగా అందంగా చూపించడం ఖాయం. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ సందడి కొనసాగుతూనే ఉంది. అందాల ఆరబోత ఫోటోలతో నెటిజన్స్ ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ మరోసారి క్లీవేజ్ షో అందాలతో మతి పోగొడుతోంది. నడుము అందాలను చూపిస్తూ, కసిగా చూస్తున్న జాన్వీ కపూర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అతిలోక సుందరి శ్రీదేవి కి అసలైన వారసురాలు జాన్వీ కపూర్ అంటూ ఫ్యాన్స్ ఈ ఫోటోలను చూస్తూ తెగ మురిసిపోతున్నారు.

## ఖర్చులో అస్సలు తగ్గని వరుణ్ తేజ్ మట్కా



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మాట్కా' సినిమాతో ఈసారి ఎలాగైనా సాలీడ్ హిట్ అందుకోవాలని అనుకుంటున్నాడు. 'మాట్కా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న భారీ చిత్రాల్లో ఒకటి. వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమా విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌ను ప్రేక్షకులకు అందించేందుకు భారీగా ఖర్చు చేస్తున్నారు. పాత కాలం వైజాగ్‌ను ప్రతిబింబించేలా రూపొందించిన సెట్లు, సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. సినిమా మేకింగ్ వీడియోలు, ప్రీ-ప్రొడక్షన్ మరియు గ్రాండ్-స్కేల్ షూటింగ్‌ను చూపిస్తూ, అందులో వరుణ్ తేజ్ గ్లింప్సెస్ కూడా ఉన్నాయి. ఇండస్ట్రీలో అయితే మట్కా సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ప్రస్తుతం మూడవ షెడ్యూల్ లో ఉంది, ఇది 35 రోజుల లాంగ్ షెడ్యూల్. ఈ షెడ్యూల్‌కి ఏకంగా 15 కోట్ల బడ్జెట్ కేటాయించబడింది. ఈ భారీ బడ్జెట్‌తో రామోజీ ఫిల్మ్ సిటీలో పాత కాలం వైజాగ్ సెట్లు నిర్మిస్తున్నారు, వీటిని 70ల మరియు 80ల దశకాల కాలానికి అనుగుణంగా రూపొందించారు. వరుణ్ తేజ్ తన విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాడు. ఇక ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతోంది. కథానాయకుడిగా గతంలో ఎప్పుడు లేనంత కొత్తగా మెప్పిస్తారని తెలుస్తోంది.


### 21న ఎల్ఐసి ఉద్యోగుల సంఘం
## 27వ వార్షిక మహాసభలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జీవిత బీమా ఉద్యోగుల సంఘం 27వ వార్షిక మహాసభలు సెప్టెంబర్ 21 శనివారం నాడు రాజమండ్రి, మోడల్ కాలనీ ఉద్యోగుల సంఘం భవనంలో జరపనున్నట్లు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుబ్బల రాంబాబు ,ఎం కోదండరామ్ లు తెలిపారు.ఈ మేరకు గురువారం ఉదయం స్థానిక మోరంపూడి లోని జీవిత బీమా సమస్త ప్రధాన కార్యాలయ ఆవరణలో 27వ వార్షిక మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలలోని 20 శాఖా కార్యాలయాల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. ప్రధాన కార్యదర్శి కోదండరాం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ అధ్యక్ష కార్యదర్శులు పి. సతీష్ ,వీ రవీంద్రనాథ్ లు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలం ఉద్యోగుల సంఘం నాయకునిగా పనిచేసి, నేడు ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా వుంటూ స్వచ్ఛంద పదవీ విరమణ పొందుతున్న గుబ్బల రాంబాబును ఉభయ జిల్లాల ఉద్యోగుల సంఘం తరపున వీడ్కోలు సభ లో సత్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ఆర్జె మ్యాథ్యూస్, జి శ్రీనివాస్ ,బత్తుల భరణి, తాతేశ్వర్, ఏ. సుబ్బారావు,ఎస్ గన్నయ్య, ఈశ్వరరావు, ఏకే విశ్వనాథ్, బొక్క శ్రీనివాస్, దొరబాబు, పట్నాయక్, పి సాయిబాబా, రామకృష్ణ,పిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణ గూర్చి దిశా నిర్దేశం

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురం గురువారం స్వచ్ఛత హి సేవ కార్యక్ర మాన్ని ప్రతి ఒక్కరూ జీవన విధానంగా మార్పు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివిధ జిల్లాల కలెక్టర్లు ఆర్డబ్ల్యూఎస్,వైద్య ఆరోగ్య, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 14 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించ నున్న పదవ విడత స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణ గూర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశిం చారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరిం చుకొని ఈ పక్షోత్సవాలలో విధి నిర్వహణలో విశేష ప్రతి భ కనబరిచిన అధికారు లకు కార్మికులకు ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సత్కరించాల న్నారు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల ప్రకారం స్వచ్ఛత హి సేవ కార్యక్ర మాలను ఈనెల 14వ తేదీన కార్యక్రమాన్ని ప్రారంభించాలని మరియు 14 వ తేదీ నుండి 17వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయా లన్నారు. అనంతరం ఈనెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద మున్సిపల్, గ్రామ స్థాయి లో, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను మొదలు పెట్టి శ్రమదానం కార్యక్రమాలు చేపటాలన్నారు స్వచ్ఛ మైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యం గా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు దుకాణాల సముదాయం చుట్టు పక్కల శ్రమదానం చేసి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర సామగ్రిని డంపింగ్ యార్డుకు తరలించాల న్నారు. సంక్షేమ పథకాల నిర్వహణలో సంతృ ప్తి చెందేవిధానం మాదిరిగా పారిశుద్ధ్య కార్మి కుల భద్రత, శ్రేయస్సును పెంచడానికి, వారికి సామాజిక రక్షణకు ఈ పక్షోత్సవాలు దోహదపడ తాయ న్నారు. వినూత్నమై న, ప్రత్యేకమైన అవగాహన పద్ధతులతో చెత్తకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడుతుం డటంతో ఈ పక్షం రోజుల్లో స్వచ్ఛత మరింతగా మెరుగు పడుతుందన్నారు.స్వచ్ఛంద, శ్రమదానం స్ఫూర్తితో బస్టాం డ్లు, రైల్వేస్టేషన్ లు, బీచ్ లు, పర్యాటక ప్రదేశాలు చారిత్రక కట్టడాలు, వారసత్వ ప్రదేశాలు, నదీ తీరాలు, ఘాట్లు, మురుగు కాలువలు, నాలాలు వంటి కార్యాల యాలు, బహిరంగ ప్రదేశాల్లో అన్ని ముఖ్యమైన ప్రదేశాల నుండి చెత్తను తొలగించడం, వారసత్వ వ్యర్థాలను తొలగించడం జరుగుతుం దన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ ను పురస్కరించుకుని స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది పౌరుల భాగస్వామ్యాన్ని సమీకరిం చాలని ఈ పక్షోత్సవం లక్ష్యంగా పెట్టుకుందన్నా రు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పౌరుల జీవన విధానంలో కూడా స్వచ్ఛత ఒక మౌలిక విధానంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. నగరాలు పట్టణాలు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో స్వచ్ఛత హి సేవా పక్షోత్స వాలను ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం ద్వారా స్వచ్ఛ త కోసం మనల్ని మనం అంకితం చేసుకోవాలన్నారు. రెండువారాల పాటు చాలా చురుగ్గా ఈ కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ విషయమై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈలు మరియు సంబంధిత అధికారులు గ్రామ స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలన్నారు. స్వచ్ఛత హి సేవ నిర్వహణ లో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, వ్యక్తిగత ఆసక్తితో ఈ కార్యక్రమాలు చేపట్టాలని, ఆయా శాఖలు కార్యక్రమాలు నిర్వహించి ఆయాఫోటోలను వాట్సాప్ గ్రూపులు నిర్దేశిత యాప్ ద్వారా సమర్పించాల న్నారు. సఫారీ కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించాల న్నారు. క్షేత్రస్థాయిలో పారిశు ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ప్రక్రియను, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవో లు పూర్తిగా పర్యవేక్షించాలని సూచించారూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్యలు దోమల నివారణ చర్యలతో పాటు పారిశుధ్యం, హానికర వ్యర్థాలు మూలంగా ప్రబలే వ్యాధులు, ఆరోగ్య భద్రతపై అవగాహనను పెంపొందించా లన్నారు. ఈ కార్యక్ర మంలో అడ్మిన్ ఎస్పీ కె వి ఆర్ పి బీ ప్రసాద్, జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, ఆర్డబ్ల్యూ ఎస్ఎస్సి సురేంద్రబాబు, జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు, సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైంవాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యావాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

## విజయవాడ వరద బాధితులకు పెనుముచ్చి సురేష్ 10వేలు రూ. ఆర్థిక సహాయం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ ముంపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాజమండ్రి ,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదేశాలు మేరకు ఇటీవల గ్రామ మండల, ముఖ్య నాయకులతో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంధర్బంగా సురేష్ ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఈ విపత్కర పరిస్థితులు వరదలు వచ్చినప్పటి నుంచి కంటిమీద కునుకులేకుండా చాలా కష్టపడుతున్నారని ఆ విషయం మనందరం మరొకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు.వారు ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలతో పాటు ప్రతి గ్రామం నుంచి కూడా మన వంతు సహాయం మనల్ని చేయమని వారు కోరడం జరిగింది,ప్రతి ఒక్కరూ మన తోచిన విధంగా సహాయం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం అని, ఎమ్మెల్యే చెప్పడం జరిగింది.ఎవరికి తోచిన సహాయం వారిని చేయమని కోరడం జరిగింది.గురువారం ఉదయం రూరల్ ఎమ్మెల్యే ఆఫీస్ నందు బొమ్మూరు,మా మాజీ సర్పంచ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాత్యేటి శివ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నా వంతు సహాయంగా 10 వేల రూపాయలు సహాయం మత్యేటి ప్రసాద్ కి పదివేల రూపాయలు పెనుముచ్చి సురేష్ అందజేయడం జరిగింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com